



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం 23 జులై 2025
పేజీలు 8


# రూ.110 కోట్లతో రహదారుల నిర్మాణం

**అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం**

**స్కాముల వైసిపి చేసేవన్నీ దుష్ప్రచారాలే**

**ప్రజల్లో చెడ్డపేరుతో చంద్రబాబుపై బురదజల్లే యత్నం**

**ఇంధన, విద్యుత్తు శాఖల మంత్రి గొట్టిపాటి రవికుమార్**





అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఏడాది కాలంలో రూ.110 కోట్లతో రహదారులు నిర్మాణం చేసినట్టు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు కనీసం మరమ్మతులకు కూడా నోచుకోలేదని పేర్కొన్నారు. కనీసం తట్ట మట్టి వేసిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మంగళవారం వెంపరాలలో ఆయన పర్యటించారు. రూ.5.10 కోట్లతో నిర్మించనున్న వెంపరాల - మైలవరం బీటీ రోడ్డుతో పాటు రూ.55 లక్షలతో జల్ జీవన్ మిషన్‌కు శంకుస్థాపన చేశారు. వెంపరాల- మైలవరం తారు రోడ్డును ఐదు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. పంచాయితీరాజ్, నాబార్డ్, ఆర్అండ్‌బి నిధులతో ఈ రోడ్లను నిర్మించామన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని విమర్శించారు. రోడ్ల వ్యవస్థను కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ప్రస్తుతం రోడ్లు వేయాలన్నా కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టామని పేర్కొన్నారు. పట్టణాలు, నగరాలతో సమానంగా గ్రామాలు, మారుమూల పల్లెలకూ మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వైసీపీ నాయకులు లిక్కర్ స్కాంతో పాటు అన్ని రకాల స్కాముల్లో ఇరుక్కుని కొట్టుమిట్టాడుతున్నారని వివరించారు. స్కాముల పేరుతో ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్న వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. దొంగ కార్యక్రమాలు పెట్టి ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ వికృత చర్యలను ప్రజలు కూడా ఖండించాలన్నారు. మోసం పేరుతో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు తమ

మిగతా 6లో

## ప్రభుత్వ సేవలపై ప్రజా స్పందన

# సంతృప్తికరంగా ఉండాలి

- పేదరికం లేని సమాజం కోసమే పి4
- పారిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం వహిస్తే చర్యలు
- గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలి
- డిప్యూటీ ఎంపిడివోలు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- బంగారు కుటుంబాలతో మాట్లాడి భరోసానిచ్చిన కలెక్టర్
- పూరిమెట్ల, ఉల్లగల్లు, కెల్లంపల్లి గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించి పేదరికం లేని సమాజాన్ని రూపొందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని కలెక్టర్ తమీమ్ అన్సారీయా అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా మండలంలోని పూరిమెట్ల, కెల్లంపల్లి, పెద్దఉల్లగల్లు గ్రామాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ, పి4 విధానంలో అవసరాల ఆధారంగా ప్రాథమిక సర్వే తీరును పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ పూరిమెట్ల గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ప్రతిరోజు డిప్యూటీ ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ నిర్వహణ సక్రంగా నిర్వహించాలని, సేకరించిన చెత్తను ప్రాసెస్ చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. వర్షాల సీజన్ ప్రారంభమైనందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించడంతో పాటు ప్రజలకు సురక్షితమైన

మిగతా 6లో





ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్ట పాల కేంద్రం వద్ద ఆంజనేయస్వామి దేవస్థానానికి సంబంధించిన రహదారి సమస్యను ఏపిఐఐసి అధికారులతో కలిసి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మంగళవారం పరిశీలించారు.

## ఏపిలో మోడల్ మత్స్యకార గ్రామాల అభివృద్ధికి చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



8 లో...





4 లో...

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





## జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జర్నలిస్టులకు నివాస స్థలాలు మంజూరు చేయాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సమావేశం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక ఎన్జీవో రిక్రియేషన్ సెంటర్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్ట్ పిల్లలకు ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం 50% ఫీజు రాయితీ కల్పించిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు లేని నిరుపేద జర్నలిస్టులకు నివాస స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని తెలియజేశారు. అందరం సమిష్టిగా కలిసిమెలిసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాత్రికేయులు మీడియా ప్రతినిధిలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం కుచెల్లపాడు గ్రామానికి చెందిన గాజుల సిధార్ధ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం అయిన బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్య మంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో రూ. 2,50,000 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని గాజుల సిధార్ధ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు మంగళవారం అందించారు.

## అమ్మవారిని దర్శించుకున్న సిద్దిపేట సిటీ పోలీస్ కమిషనర్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న బగళాముఖి అమ్మవారి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట సిటీ పోలీస్ కమిషనర్ అనూరాధ- శ్రవణ్ కుమార్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో పూర్ణకుంభముతో వేద స్వస్తితో స్వాగతం పలికి అమ్మవారికి విశేష పూజలు జరిపించి హరిద్ర శృంగార్చన హెూమ కార్యక్రమములో పాల్గొని పూర్ణాహుతి ద్రవ్యములు సమర్పణ చేశారు. వేద ఆశీర్వచనం జరిపించి అమ్మవారి ప్రసాదముగా సారె, చిత్రపటం ఈవో అందజేశారు. వీరితోపాటు సిఐడిఎస్పి ఎల్ ఈశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా సిపి అనురాధ దంపతులు ఆలయ విశేషములు తెలుసుకొని అమావాస్య హెూమ కార్యక్రమములలో ప్రసాదముల కొరకు రూ. 25,116 విరాళమును ఆలయ ఈవో ఘంటసాల నరసింహమూర్తి కి అందించారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేయనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం మంగళవారం ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ స్థలాన్ని పరిశీలించారు. ఎల్‌పి నెంబర్. 83లో 0.50 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న భూమిని జెసి గోపాలకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ ఎం. హరిబాబు, మండల తహసిల్దార్ గుండ్లతోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 'అవగాహనతోనే ఆరోగ్యం'



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిమంచిబదరీనారాయణ సహాయ, సహకారాలతో డెంగ్యూనివారణ. మాసోత్స వాన్ని. పురస్కరించుకుని మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు దోమలు వాటి రకాలు, వాటి ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులను గురించి వివరిం చారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమా కాంత్ మాట్లాడుతూ నిలకడగా ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి, వాటి సంతతిని ఉత్పత్తి చేసుకొనుట ద్వారా

దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువా పువ్యాధి, బోదకాలు వంటివ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని కనుక ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా చూసుకొనవలెనని కోరారు. దోమలు గుడ్లు పెట్టిన దగ్గర నుంచి పెద్ద దోమలుగా మారటానికి 8 నుంచి 10 రోజుల సమయం పడుతుందని కనుక ప్రజలు వారానికి కనీసం ఒక్కసారైనా నీటి నిల్వలను మార్చుకొనుట ద్వారా నీటినిలువలపై మూతలు పెట్టుకొనుట ద్వారా దోమల యొక్క ఉత్పత్తిని తగ్గించవచ్చునని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి అవకాశం కలుగుతుం దని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు రాంబాబు, వెంకటరా మయ్య, పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకురాలు శోభా రాణి విలేజ్ హెల్త్ సెక్రటరీస్ మాధవి, ఝాన్సీ రాణి, ఎం.ఎల్.హెచ్ పి.దివ్య, ఆశాకార్యకర్తలు సుమతి, లత, సుభాషిని, బుజ్జి, కరుణ కుమారి, కుష్బూ, శోభారాణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీల్లో బిల్లులు పెండింగ్: ఎంపిపి




నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామ పంచాయితీల్లో చేపట్టిన వివిధ పనులు పూర్తిచేసి గత సంవత్సర కాలంగా లక్షలాది రూపాయిల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి చెల్లింపులో జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసికోవాలని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఆరోపించారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వ సభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమైనందున అధిక ధరలకు రైతులు ఎరువులు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. అద్దంకివారిపాలెం ఎంపీటీసీ సభ్యుడు లుక్కా బాపనయ్య మాట్లాడుతూ మండలంలో మినీ గోకులాల షెడ్లు స్థానిక ఎంపీటీసీ సభ్యులకు తెలియకుండా నిర్మాణం చేపట్టారని, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ పనులు తెలుగుదేశం పార్టీ పరంగా చేపట్టి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. శ్రీనివాస రావు, ఎఓ రమేష్‌బాబు, డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ, ఆయా శాఖల అధికారులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి4కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు



రేపల్లె, మేజర్‌న్యూస్: పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని అరవపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో బంగారు కుటుంబాల ఎంపిక విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్-2047 అమల్లో భాగంగా పేదరికంపై యుద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సంపన్న వర్గాల ద్వారా తోడ్పాటునందించాలనే లక్ష్యంతో పి ఫోర్ పథకానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో ఎంపిక చేసిన కుటుంబాల నుంచి సమాచారం సేకరిం చారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు ఆర్థిక భరోసా కల్పించి భవిష్యత్తులో పేదరికం నిర్మూలించడం ఈ పథకం ఆశయమన్నారు. ఎంపిక చేసిన అట్టడుగున ఉన్న 20 శాతం మంది కుటుంబాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా కార్యాచరణను సిద్ధం చేశారని తెలిపారు. ఇప్పటికే దాతృత్వం చాటేందుకు ఆసక్తి చూపి ముందుకొస్తున్న దాతలను మార్గదర్శకులుగా గుర్తిస్తునట్లు చెప్పారు. రెండెకరాల మాగాణి, అయిదెకరాల మెట్ట భూమి, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారు నాలుగు చక్రాల వాహనం ఉన్నా, ప్రతినెలా విద్యుత్తు 200 యూనిట్ల కంటే ఎక్కువగా వినియోగిస్తున్నా బంగారు కుటుంబా నికి అనర్హులు. పీ ఫోర్ కు సంక్షేమ రాయితీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపాలనే ఆశయంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సర్ప ంచ్‌లోయ్యబాబు నాంచారయ్య, రెవిన్యూ ఇనస్పెక్టర్ రాంబాబు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## పంటల భీమా ప్రీమియం చెల్లించాలి



నగరం, మేజర్‌న్యూస్: ఖరీఫ్ వరి పంట సాగుచేసే రైతులు పిఎంఎఫ్‌బివై పథకం క్రింద ఒక ఎకరానికి రూ. 800 లు వరి పంటల భీమా క్రింద ప్రీమియం ఆగస్టు 15వ తేదీలోపు చెల్లించాలని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరిపూడి, చినమట్లపూడి గ్రామాల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేం దుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి, నికరాదాయం పొందేందుకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, ఇప్పటి వరకు ఈ-కేవైసీ చేయించని రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో పూర్తిచేసికోవాలన్నారు. అనంతరం క్షేత్ర సందర్శనలో భాగంగా వరి నారుమళ్ళు, వెద వరి సాగును పరిశీలించి రైతు లకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాస రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్. సుధ, డి. భాగ్యశ్రీ, టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్ మునాఫ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాంలో దోషులకు శిక్ష పడాల్సిందే: పూర్ణకుమారి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రజలకు నాసిరకం మద్యం సరఫరా చేసి డబ్బుతో పాటు వారి ఆరోగ్యాన్ని నాశనం చేసిన ఘనత గత వైయస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందని లిక్కర్ (మద్యం)స్కామ్ లో దోషులకు కచ్చితంగా శిక్ష పడాల్సిందేనని వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి అన్నారు. మంగళవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ఐదేళ్ల పాటు ప్రజలను జలగల్లా పట్టి పీడించి మద్యం, మైనింగ్, ఇళ్ల స్థలాలు స్కామ్ లకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. అప్పుడు ప్రతిపక్ష పార్టీగా తాము పోరాడితే అక్రమ కేసులతో అణిచివేయాలని చూశారని, ఇప్పుడు బాధ్యత కలిగిన ప్రభుత్వంగా తమ అధినేత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సొమ్ము, ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నారని చెప్పారు. సిట్ దర్యాప్తుతో మద్యం కుంభకోణంలో అసలు వాస్తవాలను వెలుగులోకి వచ్చాయని, ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి తో పాటు అతని వెనక నున్న మాజీ సీఎం జగన్ కు శిక్ష పడే రోజులు తొందరలోనే వస్తాయన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చోటు చేసుకున్న స్కాంలన్నిటి పై నిష్పక్షపా తంగా విచారించి అందుకు బాధ్యులైన వారిని శిక్షించాలని ముఖ్య మంత్రిని కోరుతున్నామని పూర్ణ కుమారి తెలియజేశారు.



## 23 వరకు అన్నదాత సుఖీభవ స్కీమ్ గ్రీవెన్స్

రేపల్లె, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ స్కీం కి సంబంధించి 23 వ తారీకు వరకు గ్రీవెన్స్ నమోదు చేసుకోవచ్చు అని వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మీ అన్నారు. మంగళవారం పోటుమేరక, కైతేపల్లి పంచాయతీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ లక్ష్మీ మాట్లాడుతూ కౌలు కార్డులు ఆవశ్యకత అలాగే అన్నదాత సుఖీభవ స్కీం కి సంబంధించి 23 వ తారీకు వరకు గ్రీవెన్స్ నమోదు చేసుకోవచ్చు అని తెలియపరిచారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల ఆవశ్యకత, నారుమళ్ళ యాజమాన్యం కలుపు నివారణ మొదలగు వాటిపై రైతులకు ముఖ్య సూచనలు ఇచ్చారు. అలాగే మన ప్రాంతానికి సరిపడే అధిక దిగుబడినిచ్చే వరి రకములను ఎంపిక చేసుకోవడం వంటి ప్రక్రియల గురించి వివరించారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలను సలహాలను పాటించడం వల్ల అధిక దిగుబడులను పొందవచ్చు అని తెలిపారు వాతావరణం అనుకూల పంటలను సాగు చేయాలని తద్వారా వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా ఉంటాయ న్నారు. ప్రతి రైతు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు ఏ ఈ ఓ సుమంత్, వీఆర్వో రాంబాబు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు రైతులు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో 'సుపరిపాలన తొలి అడుగు'



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధిష్ఠానం పిలుపు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఏ.కొత్తపల్లి, బోయమడుగుల, చింతపూడు, కోవిలంపాడు పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో మండల,స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అమలుచేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కరపత్రాలు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీలను సంవత్సరం పరిపాలనలో అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అదేవిధంగా విశ్వసనీయత పారదర్శక పాలనపై రాష్ట్రప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రజాసమస్యల పరిష్కారం అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, పి.రవికుమార్, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), అమడసాని బాలకేశవరెడ్డి, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకటకొండయ్య, షేక్ రజ్జాబ్ బాషా, పి.గురుకృష్ణ, యం.వెంకటరాజు, పలువురు నాయకులు, స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.



## రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిరాల రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయశాఖ అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమస్త్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని రైతులందరూ ఈ నెల 23 తేది లోపల మీకు సంబందించిన రైతు సేవా కేంద్రంలో సరైనపత్రాలు తీసుకోని వెళ్లి గ్రివేన్స్ నందు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మండల ఉద్యాన అధికారి పి.విష్ణు ప్రియ మాట్లాడుతూ పండ్ల తోటలు సాగు చేసుకునే రైతులు ఉపాది హామీ పథకంలో అర్హత లేని వారు ఉద్యాన శాఖ ద్వారా మీకు సంబందించిన పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు బుక్ తీసుకోని రైతుసేవా కేంద్రం నందు అప్లికేషన్ ఇవ్వాలని తెలియజేశారు. పశువైద్య అధికారి కె.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గేదెలు, మేకలు, గొర్రెలలో అంటు వ్యాదులు రాకుండా తీసుకోవలసిన జాగ్రతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు కరీమున్నీసా, రైతులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది



పొదిలి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి కట్టుబడి ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు.నరేంద్ర మోదీ పాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం మండలంలోని కోష్టాలపల్లి గ్రామంలో బిజెపి అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందించి ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల సంక్షేమం బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కోకన్వీనర్ సయ్యద్ ఖాదర్ భాషా, మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, సీనియర్ నాయకులు పువ్వాడ నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కీర్తివారిపాలెం గ్రామానికి చెందిన మసనం గోవిందు ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు కంపెన్సేషన్ మంజూరు చేయించి మంగళవారం టీడీపీ కార్యాలయంలో చెక్కును కుటుంబ సభ్యుల చేతికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు, సీఎం నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొమ్మనబోయిన రజిని, విద్యుత్ అధికారులు, కీర్తివారిపాలెం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామంలో తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వారి ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తడి చెత్త పొడి చెత్తను వేరుగా చేసుకోవాలని సూచించారు. అలాగే జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు కలిగి ఉంటే వెంటనే స్థానిక ఏఎన్ఎం ద్వారా మందులు తీసుకొని తగ్గని యెడల వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దబొమ్మలాపురం, తూర్పుపల్లెలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం తూర్పుపల్లె 183వ బూత్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించటం జరిగినది. అధికారం చేపట్టిన ఏడాదిలోపే ఇన్ని సంక్షేమ పథకాలు అమలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పెద్ద బొమ్మలాపురం గ్రామంలో 183-186 బూతులు వంద శాతం పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ 8 కో కన్వీనర్, ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టీ.యుసి ప్రధాన కార్యదర్శి పసుపు సైనికుడు ఈదర మల్లయ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు అమ్మిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (పెద్దోడు), అమ్మిరెడ్డి మల్లారెడ్డి, చింతలచెరువు రమణారెడ్డి, మేకల గంగరాజు, బేతం జాన్, పర్సపోగు పీటర్, బేతం దావీదు, నగిరి వెంకటేశ్వర్లు, నకరకంటి హుస్సేన్, గాలి నర్సిరెడ్డి, అమ్మిరెడ్డి నర్సిరెడ్డి, కొప్పుల మల్లయ్య, బేతం దిద్దివేలు, ఈశ్వర్, ఆవుల వెంకటేశ్వర్లు, మేడపోయిన రాజయ్య, మండ్ల వెంకట్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పై అప్రమత్తంగా ఉండాలి



పొదిలి, మేజర్ న్యూస్: డెంగ్యూ పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి శరత్ చంద్ర కోరారు. డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ఓబులకపల్లి గ్రామంలోని పాఠశాల నందు డెంగ్యూ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐఓ కృష్ణయ్య, హెచ్ ఏ శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు ఆదిలక్ష్మి, నాగభూషణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రమజీవుల ఆశాజ్యోతి వి.ఎస్.అచ్యుతానందన్




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత ప్రజాపోరాటాల్లో ఆరితేరిన కమ్యూనిస్టు యోధుడు, జీవితాంతం శ్రమజీవుల పక్షపాతిగా నిలిచిన కేరళ మాజీ ముఖ్యమంత్రి, మార్క్సిస్టు యోధుడు వి.ఎస్ అచ్యుతనందన్ జీవితం కమ్యూనిస్ట్ ఉద్యమానికి ప్రేరణగా నిలుస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలు సుందరయ్య భవనంలో అచ్యుతానందన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వై సిద్దయ్య, కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడారు.పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, ఎం.రమేష్, జిల్లా కమిటి సభ్యులు జె.జయంతిబాబు, కాలం సుబ్బారావు, పూసపాటి వెంకట్రావు, బి.రఘురామ్, జి.రమేష్, కంకణాల రమాదేవి, వి.బాలకోటయ్య, నాయకులు పెంట్యాల హనుమంతరావు, జి.శ్రీనివాసులు, నగర కమిటి సభ్యులు యన్ వీరాస్వామి, తంబి శ్రీనివాసులు,దామా శ్రీనివాసులు టి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు



**మండల టిడిపి కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి**

పొదిలి, మేజర్‌న్యూస్: దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, ఆ ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని మండల టిడిపి కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి అన్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు,యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి సహకారంతో మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని రామాయణ కండ్రిక, మాదాలవారిపాలెం గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను కరపత్రాలు అందించి, ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మీగడ నడిపి ఓబుల్ రెడ్డి, చిన్న ఓబుల్‌రెడ్డి, తరిగొప్పుల శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, విష్ణు, మీగడ సాంబయ్య రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎడ్లూరుపాడులో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కంది పంట వేసే ప్రతి రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ ఆహార పద్ధతి మిషన్ పంపు దినుసుల కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ, రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా అర్హతకలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమఫలాలు అమలుచేస్తూ పారదర్శక సుపరిపాలన అందిస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో టిడిపి అధిష్ఠానం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ముందుగా గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య నాయకత్వంలో మండల టిడిపి సీనియర్ నాయకుడు చెరుకుపల్లె తిరుపతిరెడ్డి, మండల పిఏసియస్ అధ్యక్షుడు, టిడిపి యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు ఎమ్మెల్యే ఉగ్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం అధిష్ఠానం సంవత్సరపాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలు అమలు, రాష్ట్రాభివృద్ధి గురించి ముద్రించిన కరపత్రాలు ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వ సంక్షేమపాలన వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ పారదర్శక పాలన




అందిస్తున్నట్లు అందులో భాగంగా పింఛన్ల పెంపు, మెగాడియస్సీ, ఉచిత ఇసుక విధానం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, తల్లికివందనం తదితర పథకాలు అమలుచేసినట్లు అన్నాక్యాంటీన్లు ప్రారంభించినట్లు అదేవిధంగా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి పథకాలు ఆగష్టునెలలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్రప్రజల సంక్షేమం రాష్ట్రాభివృద్ధికి విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషిచేసి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, చెరుకుపల్లె తిరుపతిరెడ్డి, కత్తులపల్లె సుబ్బారెడ్డి, మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు ఎన్.సి.మాలకొండయ్య, ముప్పాళ్ల నరసింహరాజు, పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు, బోయళ్ల నారాయణరెడ్డి, కామనబోయిన వెంకటస్వామి, అమడనాని బాలకేశవరెడ్డి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, దాసరి మల్లికార్జున, పోకల మాల్యాద్రి, ఆర్.వి, కె.వెంకటకొండయ్య, తోట రవికుమార్, లాయర్ శ్రీను, దుగ్గిరెడ్డి శ్రీను, ఖాజావలి బ్రదర్స్, డి.ఆదినారాయణ, కె.సత్యం, వి.వెంకటనారాయణ, కె.తిరపతయ్య, బేరి రమణారెడ్డి, కత్తులపల్లె మౌలాలిరెడ్డి, యం.లక్ష్మయ్య, ప్రసాద్, ఇండ్ల లక్ష్మణ్, చాంద్, సీతారామయ్య, సుబ్బారెడ్డి, రాజశేఖర్, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి వినతులను మంత్రి డాక్టర్ స్వామి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. వైసిపి హయాంలో ప్రజలను దోచుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించు కున్న పాపాన పోలేదని తెలిపారు. ఏడాది కూటమి పాలన ను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించుతున్నట్టు తెలి పారు. ప్రజల నుండి వచ్చిన వినతులను అధికారులతో మాట్లాడి మంత్రి డాక్టర్ స్వామి పరిష్కరించారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు మేజర్‌న్యూస్: ఎంపీ యూపీ స్కూల్ నరవ బయనపల్లి స్కూల్లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ముత్తుముల అశోక్ రెడ్డి శాసనస భ్యులు గిద్దలూరు వారు పాఠశాలను సందర్శించడం జరిగింది. స్కూల్లో జరుగుతున్న చదువు పట్ల, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల సంతోషం వెలువరించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలు డ్రైనేజీసమస్య, వాటర్ సప్లై సమస్య, ఇతర సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శేఖర్, బాబాయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ తిరుమల రెడ్డి, పెద్దలు, ఉపాధ్యాయులు, పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గిద్దలూరు మండలంలోని కొంగలవీడు, బయనపల్లె, కొమ్మునూరు గ్రామాల్లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పర్యటించారు. కొంగలవీడు గ్రామంలో రూ.15లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు, కొంగలవీడు గ్రామం నుండి నరవ గ్రామానికి రూ. 3 కోట్ల 20 లక్షలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డును ప్రారంభించారు. వేములపాడు, కొమ్మునూరు గ్రామాల్లో రూ. 20 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మహిళలు, అవ్వా, తాతలతో



మాట్లాడి, గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని, మహిళా సంక్షేమానికి, రైతుల సంక్షేమానికి, యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. గత వైసీపీ పాలకులు రైతులను నట్టేట ముంచిందని, రైతుల పేరు చెప్పుకొని నాడు అధికారంలోకి వచ్చి రైతుల మోటార్లకు మీటర్లు బిగించిన ఘనత జగన్ రెడ్డిదేనని అన్నారు. కూటమి పాలనలో రైతుల సంక్షేమం కోసం, గిట్టుబాటు ధరలు, పొగాకు, మామిడి కొనుగోళ్లకు కృషి చేస్తుంటే వైసీపీ అధినేత జగన్ రెడ్డి మాత్రం మొసలి కన్నీరు కార్చటం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ. 20 వేలు అందచేస్తామని, మొదటి విడతగా ఆగష్టు 15 వ తేదీన రూ. 7 వేల రూపాయలు జమ చేయటం జరుగుతుందన్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వమన్నారు.

## ఇది మాట తప్పని ప్రభుత్వం: ఎమ్మెల్యే మాలకొండయ్య




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ ఎదుట గత 11 రోజులుగా ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెను ఎమ్మెల్యే మాల కొండయ్య నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతూ జీవో ను విడుదల చేయడంతో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు నెలల తరబడి దీక్షలు ధర్నాలు చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న కార్మికులకు జీతభత్యాలు పెంచడంతో కార్మి కులు సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ రషీద్, చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, పిఏసియస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పన్నెండు లక్షలు రూపాయలు సీఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అందచేశారు. ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామానికి చెందిన భూమ అనూష గతంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేసుకోగా గొట్టిపాటి లక్ష్మీ సహాయ సహకారంతో మంజూరు అయిన చెక్కును నరసరావుపేటలో 12లక్షల రూపాయల చెక్కుశ్రీ దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా భూమ అనూష తండ్రికి అందజేశారు. అనూష కుటుంబం డాక్టర్ లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.





## అనంతపురం జిల్లా ఎస్పీ ఎమ్మెల్యేలను కలసిన తాండ్ర

బాపట్ల మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా మాజీ సైనికుల సమస్యల పై జిల్లా ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే లను రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బృందం కలిశారు. ప్రతిష్ఠాత్మకంగా అనంతపురం జిల్లాలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి రాష్ట్ర స్థాయి జనరల్ బాడి మీటింగ్‌లో పలు సమస్యలపై అర్జీలను స్వీకరించిన అనంతరం తన దృష్టికి వచ్చిన అనం తపురం జిల్లాలోని మాజీ సైనికుల సమస్యల పై మంగళ వారం అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్, స్థానిక శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, సహా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ తిమ్మప్ప, ఈ సి హెచ్ ఎస్ పాలిక్లినిక్ మెడికల్ అధికారి కల్నల్ ఓం ప్రకాష్ లను కూడా మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా వ్యాప్తంగా మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివరించి త్వరితగతిన పరిష్కారాలు చూపాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్నం విశ్వేశ్వర రావుల బృందం. రాష్ట్ర కమిటీ టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్, సెంట్రల్ డివిజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, అనంతపురం అసోసియేషన్ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, రమేష్ రెడ్డి, నల్లప రెడ్డి, బాపట్ల జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముహమ్మద్ ఆయుబ్, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, జాయింట్ సెక్రటరీ పి సుబ్బారావు సీనియర్ మాజీ సైనికులు సురేంద్ర, షేక్ కరిముల్లా మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## నేడు బికేపాడులో 'సుపరిపాలన తొలి అడుగు'

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దుకూర పాడు గ్రామంలో సాయంత్రం నాలుగు గంటలకు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు కడియాల లలిత సాగర్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం ఇంటింటికీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

# ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎరీక్షన్ బాబు





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమమే 'సుపరిపాలనలో తొలిఅడుగు' ఈ పేరుతో ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో నియోజకవర్గంలో రోజుకో గ్రామంలో నిర్వహిస్తున్నాడు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అందులో భాగంగా మంగళవారం యర్రగొండపాలెంలోని 22వ వార్డ్ ఎస్టీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు వివరించారు.సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరించారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కూటమి నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే బియన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడం సాధ్యమని ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు మంగళవారం రాత్రి చీమకుర్తి మండలం చినరావిపాడు గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగు దేశం కార్యక్రమంలో పాల్గొన్ని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్, మండలపార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్,గాలి వెంకట సుబ్బయ్య, గాలి వెంకట సుబ్రహ్మణ్యం,మండల సెక్రటరీ ఇస్త్రార్ల ఏడుకొండలు, దాసరి సుబ్బారావు, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి,బొడ్డు రామారావు ,నగేష్, బాబు,మార్తా రవి, కడియాల సుబ్బారావు, మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనే 'పి-4' లక్ష్యం

**- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ -**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మానవ సేవే మాధవ సేవగా గుర్తించి సహాయార్థులకు అండగా నిలిచేందుకు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. పీ-4 పథకంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన సూచించారు. హెూల్ సేల్ డీలర్స్ అసోసియేషన్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్, ఎల్పిజి గ్యాస్ డీలర్స్ అసోసియేషన్స్, పెట్రోల్ బంక్ ఓనర్స్ అసోసియేషన్స్, హెూటల్స్ - రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్స్, సినిమా థియేటర్స్ ఓనర్స్ అసోసియేషన్స్, తూనికలు - కొలతల డీలర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన వేరువేరుగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ - 4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ వివరించారు. సమాజంలో ఆర్దికంగా పైస్థాయిలో ఉన్న 10శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20 శాతం కుటుంబాలకు పలురకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు మన జిల్లాలో 74వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని 'బంగారు కుటుంబాలు'గా పేర్కొంటున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యతగా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేదరిక రహిత సమాజ ఆవిష్కరణలో భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ వరలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే చంద్రబాబు లక్ష్యమని అందులో భాగంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, మహిళలంటే వైకాపా పార్టీకి గాని నాయకులు గాని గౌరవం లేదని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మన మంచి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణానికి రంగం సిద్ధం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత ఐదేళ్లు వైసిపి ప్రభుత్వంలో ఆర్థిక వినాశనానికి కారణమై అన్ని రంగాలు విధ్వంసం అయ్యాయని విధ్వంసం నుండి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకు వెళుతూ ఇచ్చిన ప్రతి హామీని ఏడాది లోపే అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా మన కూటమి ప్రభుత్వం నడుస్తుంది. ఎంత ఆర్థిక భారం అయినప్పటికీ మహిళలకు ఇచ్చిన మాటకోసం ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తుంది. ఇలా మన అభివృద్ధి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ వలె ఆంధ్ర రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రం వీడి వెళ్లిన పరిశ్రమలు రప్పించడం ఆంధ్ర రాష్ట్రానికి స్వర్ణాంధ్రగా మార్చే లక్ష్యంగామన కూటమి పాలన సాగుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు లో ఇంటింటికి వెళుతుంటే ప్రతి ఇంట్లో కూటమి ప్రభుత్వ వెలుగులు వికసిస్తున్నాయని డాక్టర్ లక్ష్మి వివరించారు.

## ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**మంత్రి నారా లోకేష్‌కు లేఖ ద్వారా జగదీష్ విజ్ఞప్తి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఏర్పడి మూడు సంవత్సరాలైనా ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉందని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో ప్రకాశం జిల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంవత్సరమైన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ప్రక్షాళన చేసి పర్మనెంట్ వీసి, పర్మినెంట్ రిజిస్టార్ నియమించాలని కోరారు. పీజీ విద్యార్థులకు 50 కోట్లు అందుబాటులోకి తీసుకురావాలని పార్లమెంట్ దగ్గర ఉన్న1 19 ఎకరాల స్థలమును విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని హాస్టల్ సదుపాయాలు కల్పించాలని సొంత భవనాలు నిర్మించాలని క్వాలిఫికేషన్ లేకుండా ఫ్యాకల్టీ నియమించిన వారిపై చర్యలు తీసుకోవాలని 500 కోట్లు ప్రస్తుత నిధులు కేటాయించాలని నారా లోకేష్‌కి లేఖనం విడుదల చేశారు. జగదీష్‌తో పాటు ఉపాధ్యక్షులు కొమ్ము రాజీవ్, రాము, ఈస్టర్, మరియా బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**- క్యాంపును ప్రారంభించిన జిల్లా జడ్జీ ఏ. భారతి**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు బార్ అసోసియేషన్, ఆస్టర్ రమేష్ నల్లూరి సూపర్ స్పెషాలిటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఉదయం జిల్లాజడ్జి ఏ.భారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు 7వ అదనపు జిల్లా జడ్జి టి.రాజా వెంకటాద్రికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్కర్‌రావు మాట్లాడుతూ న్యాయవాదులు న్యాయ సిబ్బందికి 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 1వ ఆదనపు జిల్లా జడ్జి టి. రాజ్యలక్ష్మి, 2వ ఆదనపు జిల్లా జడ్జి, లలిత, 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.పూర్ణిమ, 8వ అదనపు జిల్లా జడ్జి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి జి.దినా, ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ, పి.ఎస్.జె కోర్టు న్యాయమూర్తి ఎస్ హేమలత, డిఎల్ఎస్ఎ సెక్రటరీ షేక్. ఇబ్రహీం షరీఫ్, ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎస్.కోమలవల్లి, 1 ఏ.డి.యమ్ కోర్టు న్యాయమూర్తి వై. శాలిని, 2 ఏ.డి.యమ్ కోర్టు న్యాయమూర్తి షైక్. రోషన్, 3 ఏ.డి.యమ్ కోర్టు న్యాయమూర్తి వి. నవ్యశ్రీ, పి.డి యమ్ కోర్టు న్యాయమూర్తి భాను సాయి. ఏ.ఎస్.జె కోర్టు న్యాయమూర్తి సిహెచ్.వి రామకృష్ణ, న్యాయవాదులు, న్యాయసిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీని జిసిడిఓ ఆకస్మిక తనిఖీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్:మోటుమాలలో ఉన్న కేజీబీవీని సమగ్ర శిక్ష ఒంగోలు జిసిడిఓ కే. హేమలత మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని, విద్యతోనే మన జీవితాలు బాగుపడతాయని ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలని ఆమె కోరారు. పాఠశాల రికార్డులను, తరగతి గదులను,పరిసరాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియ జేశారు. అనంతరం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం వారు కేజీబీవీ ఉపాధ్యాయులకు నిర్వహించిన లైఫ్ స్కిల్స్ ఎగ్జామ్ జరిగే తీరును పరిశీలించారు.


## 27న మద్దిపాడు ఏఎంసి చైర్ పర్సన్ మన్నం రాజేశ్వరి ప్రసాదుల ప్రమాణ స్వీకార మహెూత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ నెల 27వ తేది ఆదివారం ఉదయం 11 గంటలకు సంతనూతలపాడు లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరగబోయే మద్ది పాడు ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కోరారు. మంగళవారం రాత్రి టిడిపి కార్యాలయంలో మద్దిపాడు ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి సంబంధించి టీడీపీకి నాయకులు కార్యకర్తలు అభిమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాద్, సహకార సంఘం అధ్యక్షులు పునాటి వెంకటరావు, ఏ.శేషారావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, సూరంపల్లి హనుమంతరావు, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

## వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పోతవరం గ్రామ పంచాయతీలోని ఇటీవల ఎన్నాబత్తిన బాల నరసయ్య, అదే గ్రామానికి చెందిన గోపిశెట్టి చిన వెంకటేశ్వర్లు మరణించారు. ఇరువురి కుటుంబ సభ్యులను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరామర్శించారు. టిడిపి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న సానే సుబ్బు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై టి శ్రీరామ్ అన్నారు. పట్టణంలోని విజేత ఐఐటీ, నీట్ అకాడమీ, మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రహదారి ప్రమాదాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ గురుంచి అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్ధాలు జీవితాలను నాశనం చేస్తాయని వాటికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్ళేటప్పుడు హెల్మెంట్ ధరించడంతోపాటు అతివేగంగా నడపరాదని సూచించారు .గుడ్ టచ్ బాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువులలో రాణించి ఉన్నత స్థితికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు



పొదిలి, మేజర్ న్యూస్: కూటమి పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఇమాం సాహెబ్ అన్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అదేశాల మేరకు మంగళవారం బూత్ నెంబర్ 225 లో సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఏడాదిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు అందించి వివరించారు. కార్యక్రమంలో భాష, సుబ్బయ్య, సుభాని, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు నిరోధానికి క్రమశిక్షణ కలిగిన విద్యకు ప్రాధాన్యతనివ్వండి: ఎస్ఐ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుండి విద్యార్థినీ విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా విద్యను అభ్యసించినవి కాక అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సైబర్ నేరాలు సైతం అలవాటు పడకుండా మహిళల పట్ల గౌరవంగా మెలిగే విధంగా మంచి విద్యార్థులుగా ఎదగాలని కోరుతూ త్రిపురాంతకం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శివ బసవ రాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని మేడపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఉపాధ్యా యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ బసవరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా ఎదగాలంటే గురువులను పెద్దలను గౌరవించాలి తప్పుడు అలవాట్లకు దూరంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం

**16వ వార్డు 'సుపరిపాలనలో తొలి అడుగు'**
**మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య**



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తల్లికి వందనం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసి ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే వారందరికీ పథకం వర్తింపజేసి చరిత్ర సృష్టించారని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. దర్శి మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులో ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందుతుంది అని రాష్ట్రంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు ప్రజలకు చంద్రబాబు నాయుడు అందిస్తున్నారనిఅని ఆయన అన్నారు. ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలన్నిటిని అమలు చేసి ప్రజల గుండెల్లో చంద్రబాబు నాయుడు చిర స్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న, నారపు శెట్టి మధు, ఉరిబిండి మధు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలపై ప్రజా స్పందన సంతృప్తికరంగా ఉండాలి







**మొదటి పేజీ తరువాయి** తాగునీరు అందజేయాల్సిన బాధ్యత పంచాయతీరాజ్ శాఖ అధికారులపై ఉందన్నారు. తాగునీటి పైపులైన్లు ఎక్కడా లీకేజీ జరగకుండా చూడాలని, అలాగే ప్రభుత్వం నిర్దేశించిన రోజులలో ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్‌తో పరిశుభ్రం చేయాలని, కొళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఎలా వుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, సేవలు పనితీరు ఎలా వుందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజాస్పందనల సంతృప్తి స్థాయిని పెంపొందించే విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. గ్రామంలో గుర్తించిన బంగారు కుటుంబాల సభ్యులతో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికం లేని సమాజాన్ని రూపొందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. అనంతరం కెల్లంపల్లి గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో గుర్తించబడిన బంగారు కుటుంబాల సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి భరోసా కల్పించారు. ఈ గ్రామంలో పి4 కార్యక్రమం కింద పది కుటుంబాలను దత్తత తీసుకున్న నిడమానూరు శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్ట్ తొట్టెలు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెలకు ఎంత జీతం ఇస్తున్నారని, హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఉందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద ఉల్లగల్లు గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, వర్మీ కంపోస్ట్ తొట్టెలను, పనితీరును పరిశీలించారు. ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ శ్రీదేవి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ఎన్ఎస్ రక్తకణాల సేకరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ధాత్రి స్వచ్ఛంధ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో రక్తకణాల నమూనాల సేకరణ క్యాంప్ నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. కళాశాలలో రెండో ఏడాది, మూడో ఏడాదిలో చదువుతున్న విద్యార్థుల నుంచి రక్తకణాల నమూనాలను స్వీకరించారు. మొత్తం 1100 మంది వారి నమూనాలను స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఇచ్చారు. ధాత్రి బ్లడ్ స్టెమ్ సెల్ డోనర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుంచి నమూనాలను సేకరించి వారి గ్రూపులను భద్రపరుస్తుంది. క్యాన్సర్ పేషంట్లకు రక్తకణాలు అవసరమైనప్పుడు గ్రూప్ మ్యాచ్ అయినప్పుడు వారి నుంచి రక్తక్కణాలు డొనేట్ చేపిస్తారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ధాత్రి వారితో కలిసి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా నమూనాలను ఇచ్చిన విద్యార్థులను, ధాత్రి సభ్యులు లావణ్య, రాజ్ కిరణ్, జోత్స్న, వివేక్ డేన్జిల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అభినందించారు. గతంలో ఇలా నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అవ్వడంతో క్విస్ కళాశాలకు చెందిన విద్యార్థి ఆరేళ్ల చిన్నారి ప్రాణం కూడా కాపాడినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావుకి ప్రశంసపత్రం, జ్ఞాపికను అందజేశారు.

## రూ.110 కోట్లతో రహదారుల నిర్మాణం



**మొదటి పేజీ తరువాయి** ఉనికిని కాపాడుకునేందుకు డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని స్పష్టం చేశారు. సుమారు 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛన్లుగా అందిస్తున్నామని, తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూరు శాతం రాయితీపై అందిస్తున్న కంది విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

పొదిలి, మేజర్ న్యూస్ : ఆహార మరియు పోషకాహార భద్రత పథకంలో భాగంగా నూరు శాతం రాయితీతో ప్రభుత్వం సరఫరా చేస్తున్న కంది విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని కొండాయపాలెం, మూగ చింతల రైతు సేవా కేంద్రం నందు పొలం తెలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి ఆదినారాయణ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రానికి తాళం.. వైద్యసేవలు బంద్





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రతిరోజూ ప్రభుత్వ ఆసుపత్రులో పనిచేయాలన్న నింబం ధనలకు వైద్య సిబ్బందితో తూట్లు పడుతున్నాయి. సాధారణంగా పండుగలకు ఒకరో ఇద్దరో ఆరోగ్య కేంద్రాలలో ఉండి ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందిస్తారు. అలాంటిది ఒక సాధారణ రోజుల్లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పీహెచ్సి మూతపడుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలందక.. రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో హెల్త్ క్లినిక్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్సీలలో ఇద్దరు వైద్యాధికారులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎన్వో గానీ, ఎఫ్ఎన్వో, ఎంపీహెచ్వై ఇలా మొత్తంగా 14మంది వైద్య సిబ్బంది ఉండేలా ఏర్పాటు చేశారు. ఇద్దరిలో ఒక వైద్యుడు ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందిస్తారు.. మరో వైద్యుడు 104 వాహనం ద్వారా పీహెచ్సీ పరిధిలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్కు వెళ్లి ఉదయం నుంచి ఓపీ చూడడం, మధ్యాహ్నం నుంచి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు చేసుకున్న వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన రోగులు, పాఠశాలలు విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారులకు వైద్య సేవలందిస్తారు. వైద్య సిబ్బంది ఉదయం 9గంటల నుంచి మధ్యా హ్నం భోజన విరామ సమయం మినహాయించి సాయంత్రం 4గంటల వరకు విధుల్లో ఉండాలి. కానీ ముటుకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాత్రం దీనికి మినహాయింపుగా ఉన్నారు. రోగులకు వైద్య సేవలు అందించేది దేవుడు ఎరుగు వారు మాత్రం ఎవరు చూడలేదులే అనుకున్నారో లేక ఎవరేమి చేస్తారులే అనుకున్నారో కానీ మంగళవారం మాత్రం ముటుకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మాత్రం తాళం వేసి దర్జాగా ఎవరి పనులకు వారు వెళ్లిపోయారు. ప్రైవేట్ హాస్పటల్‌కి వెళ్ళి వేళకు వేళకు డబ్బులు పెట్టలేక ప్రభుత్వ ఆసుపత్రుకి వెళితే వారు మాత్రం తాళాలు వేసుకుని తలుపులు తియలేదని రోగులు వాపోతున్నారు.



## ఎమ్మెల్యే సొంత నిధులతో వ్యాయామ ఉపాధ్యాయురాలి నియామకం

బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలు ను ఎమ్మెల్యే సొంత నిధులతో నియమించారు. పట్టణంలోని సరస్వతి స్మారక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 10వ తేదీ జరిగిన మెగా పిటిఎం లో బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులకు వ్యాయామ అధ్యాపకులు కొరత ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యకు పరిష్కారం చూపుతూ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సొంత నిధులతో పి ఈ టి లక్ష్మీ తిరుపతమ్మను నియమించారు. మంగళవారం విద్యార్థులకు వ్యాయామ బోధన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.



## పంటల బీమా గోడపత్రిక ఆవిష్కరణ

టంగుటూరు మేజర్‌న్యూస్: ఖరీఫ్ 2025 పంటల భీమా గోడ పత్రికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ ఎక్కువమంది రైతులకు పంటల భీమా గురించి సరైన అవగాహన కల్పించి రైతులకు పం టల భీమా ప్రీమియం చెల్లించుకునేలా గ్రామ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం రైతుల పక్షపాతి అని ప్రతి రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి, ఐసి, ఐసిఐ, పంటల బీమా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి కృషిచేయాలి: ఎస్సై



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజంలో మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత సమాజస్థాపనకు విద్యార్థులు ప్రజలు ప్రతిఒక్కరు కృషిచేయాలని యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పెదరాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలు ఆరోగ్యసమస్యలు తదితర విషయాలపై విద్యార్థులకు యస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ మత్తుపదార్థాలు అలవాటు వలన ఆరోగ్య సమస్యలు తలెత్తి సమాజంలో వ్యక్తిగత గౌరవం దెబ్బతింటున్నట్లు ప్రతిఒక్కరు సమాజంలో డ్రగ్స్ లేకుండా వ్యతిరేకంగా పోరాటం చేయాలని గ్రామాల్లో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు గురించి విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాలని యస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో యస్ఐ వెంకటేశ్వర నాయక్, ప్రధానోపాధ్యాయులు బోడప్రసాద్, కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## పమాదవశాత్తు జారిపడిన వ్యక్తి మృతి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: సముద్రంలో చేపల వేటకి వెళ్లి వేట చేస్తూ ప్రమాదవశాత్తో సముద్రంలో జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తపాలెం పంచాయతీ లో మంగళవారం జరిగింది. అడవులదీవి ఎస్సై బాబురావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపాలెం పంచాయతీ శారద నగర్ గ్రామానికి చెందిన బాలకోటయ్య అతని సోదరుడు బాల శ్రీను సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. వేట చేస్తూ ప్రమాదవశాత్తో బాల కోటయ్య(23) సముద్రంలో జారిపడి మృతి చెందాడని తమ్ముడు శ్రీను తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై బబురావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మృతి దేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు పంపినట్లు ఎస్సై బాబురావు తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులు పాఠశాలలో క్రమ శిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అడవులదీవి ఎస్సై బాబురావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం అలవలదీవి స్టేషన్ పరిధిలోని కొత్తపాలెం జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు ఎవర్నెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ స్కూల్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎవరైనా చెడు అలవాటులకు పాల్పడితే మీ తల్లిదండ్రులకు తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి పలు సూచనలు చేశారు.

## కృషి వికాస్ యోజన ఖరీఫ్ సీజన్ సాగు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బసినేపల్లి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రఫీక్ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పధకాలు, విత్తన సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు మొదలైన అంశాల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి.వి.శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మొక్కజొన్న,, సజ్జ, టమోటా, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఆర్‌సిఎఓ వెంకట శేషమ్మ ఎఓ షేక్ అబ్దుల్ రఫీక్, ఎఈఓ ఆది గణేష్, వి.ఎ.ఎ సుభాని, రైతులు పాల్గొన్నారు.

## ఉన్నతంగా బంగారు కుటుంబాలు




నగరం, మేజర్‌న్యూస్: బంగారు కుటుంబాల స్థితి గతు లను తెలిసికొని, వారి కుటుంబాలు ఉన్నతంగా తీర్చి దిద్దేందుకు అవసరమైన చర్యలు గైకొంటామని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి, రేపల్లె నియోజక వర్గ ప్రత్యేక అధికారి రామలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్ర మైన నగరం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద జీరో పావర్టీ (పి4) గ్రామ సభ నిర్వహించారు. గ్రామానికి చెం దిన 43 బంగారు కుటుంబాలు హాజరు కాగా, అందులో ఆరుగురిని ఎంపికచేసి వారి అభిప్రాయాలను మార్గదర్శకులతో అనుసంధానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావు, మండల తహశీల్దారు నాంచారయ్య, డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి, బంగారు కుటుంబాలు, మార్గదర్శకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శృంగార పురం లోని అన్నం రంగమ్మ మెమోరియల్ ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో బండ్రెడ్డి రజని విద్యార్థులకు జామెండ్రి బాక్స్ లు,బాగా చదివే పిల్లలకి ప్రోత్సహాక బహుమతులు గా ఎగ్జామ్ పాడ్స్ అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా రజనీకి మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణతో పాటు సేవా దృక్పథం అలవరచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోన కృషితో వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా చేజర్ల



బాపట్ల మేజర్ న్యూస్: వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీ విశేషంగా కృషి చేసిన ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బాపట్ల పట్టణం రథం బజార్ సెంటర్ లో గల వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పార్టీ పెద్దలు వైవి సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ మాధవరావు, బాపట్ల ఇంచార్జ్ కోన రఘుపతి కి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్తానని 2029లో అనే కాకుండా రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తానని బాపట్ల అభ్యర్థి కోన రఘుపతి కి 15000 పైచేలుకు మెజార్టీ వచ్చేలా అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని తెలియజేశారు. బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగితా సుధీర్ బాబు,మండల అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జోగి రాజ, ఇమ్మడిశెట్టి శ్రీను,సముద్రాలు,మచ్చ శ్రీనివాస రెడ్డి, కోకి అంకి రెడ్డి,బుర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ఎంపిడివో ప్రత్యేక దృష్టి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్ట్యా సారించారు. మంగళ వారం బావాజీ పాలెం పంచాయితీని సందర్శించి చెత్తను తరలిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, వాహనాలను ఆమె పరిశీలించారు. తడి ,పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఆమె సూచించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో నెలకొన్న చెత్తను రోడ్డుపై పడవేయకుండా పారిశుద్ధ్య కార్మికులు వచ్చినప్పుడు వారికి అందించాలని ఇంటి యజమానులకు తెలియజేశారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఏపిలో మోడల్ మత్స్యకార గ్రామాల అభివృద్ధికి చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో మోడల్ మత్స్యకార గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఉన్న మోడల్ మత్యకార గ్రామాల అభివృద్ధి, మంజూరు చేసినవి, గత మూడు సంవత్సరాల్లో కేటాయించిన వాడిన నిధులు, తీర ప్రాంత మత్యకార గ్రామాల ప్రజలు వాతావరణ మార్పు దుర్భాలత్వాల తట్టుకొనే పరిష్కార చర్యల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని మోడల్ మత్యకార గ్రామాల మత్యకారుల ఆర్ధిక సామాజిక ప్రయోజనాల అభివృద్ధికి ఒక యూనిట్ రూ. 750 లక్షల చొప్పున 2020–21 నుండి కేంద్ర మత్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ వారు 'ప్రధాన్ మనత్రి మత్య సంపద యోజన పథకాన్ని' అమలు చేయుచున్నదని, దీని వలన మత్యకారులకు మౌలిక ఆధునిక సదుపాయాలు, విపత్తులు తట్టుకొనే ఇళ్ళు, తుఫాను, సునామి ఆశ్రయాలు, పట్టిన చేపల సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద దేశం, ఆంధ్రప్రదేశ్‌లో 100 గ్రామాలలోని మత్యకారల అభివృద్ధికి ఒక గ్రామ యూనిట్‌కు రూ.750 లక్షల చొప్పున మంజూరు చేయబడిందని తెలిపారు. వాతావరణ మార్పు దుర్భాలత్వాల తట్టుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన శ్రీకాకుళం జిల్లాలో 3, కృష్ణా జిల్లాలో 2, బాపట్ల జిల్లాలో 2, నెల్లూరు జిల్లాలో 2, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ప్రకాశం, తిరుపతి జిల్లాలలో ఒకటి చొప్పున మొత్తం 15 మత్యకార గ్రామాలను కేంద్రం ఆమోదించి రూ. 30.00 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పథకం క్రింద 2020–21 నుండి 2024–25 వరకు రాష్ట్రాలు పంపిన ప్రతిపాదనలను కేంద్ర ఆమోదించినదని కేంద్రమంత్రి తెలియజేశారు.

# రెవెన్యూ నిర్లక్ష్యం.. రైతుల ప్రదక్షిణలు

## సెలవులో కందుకూరు తహసీల్దార్

## వారం రోజులుగా ఎవరికీ బాధ్యతలివ్వని ఉన్నతాధికారులు

## కార్యాలయం చుట్టూ రైతులు, విద్యార్థుల ప్రదక్షిణలు

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారుల పనితీరు




కందుకూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కందుకూరులో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కష్టాలకు గురిచేస్తుంది. రైతులు విద్యార్థులు ప్రజలు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. కందుకూరు తహసీల్దార్ గత వారం రోజుల నుంచి సెలవులో ఉన్నా ఇన్‌ఛార్జి బాధ్యతలు ఎవరికీ అప్పగించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎంసెట్ కౌన్సిలింగ్ సమయం దగ్గర పడటంతో విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రాలు నివేశన పత్రాల కోసం కార్యాలయం చుట్టూ జరిగిన సర్టిఫికెట్లు జారీ చేసే అధికారం లేకపోవడంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రైతులు భూ సమస్యలు, మ్యుటేషన్, రీ సర్వేలో తప్పుడు తడకలను సరి చేసుకునేందుకు ప్రతిరోజు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వెనుతిరిగే పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో చేసిన భూముల రీ సర్వే తప్పుడు తడకలుగా ఉండటంతో గ్రామాల్లో రైతుల మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయి. వాటిని సరి చేయించుకునేందుకు రైతులు కార్యాలయానికి వచ్చిన సందర్భంలో తహసీల్దార్ సెలవులో ఉండటం, ఇన్‌ఛార్జి బాధ్యతలు ఎవరికీ అప్పజెప్పకపోవడంతో రైతుల సమస్యలు ఎలా పరిష్కరించాలో అర్థం కాక కార్యాలయ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. ఒకవైపు కూటమి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రజల సమస్యలు, రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తుంటే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా తయారైంది.

# పొగాకు కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

## వర్చువల్‌లో సీఎం చంద్రబాబునాయుడు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశమై వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి ఎరువులు, పొగాకు కొనుగోలు, డ్రోన్స్ వినియోగం, సీజనల్ కండిషన్స్, పంట నమోదు వివరాలు, రిజర్వాయర్‌లో నీటి నిల్వలు, వర్షపాతం, పురుగు మందుల వినియోగం, సేంద్రీయ వ్యవసాయం తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పొగాకు కొనుగోలును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఒంగోలులోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు. జిల్లాలో 224 మంది రైతుల వద్ద నుంచి 657 మెట్రిక్ టన్నుల నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయటం జరిగిందని, దీని విలువ సుమారు 5.5 కోట్లు వుంటుందని కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాకు సరిపడా ఎరువుల నిల్వలు వున్నాయని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ డిఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





సుపరిపాలన తొలి అడుగులో భాగంగా నాయుడుపాలెంలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సారధ్యంలో మంగళవారం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కరపత్రాలు అందజేసి వివరించారు.



# ఏడాది పూర్తిపై ఉపకులపతికి అభినందనల వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆంధ్రకేసరి యూనివర్సిటీకి ఇంచార్జి ఉప కులపతిగా నియమితులైన ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉద్యోగులు ఆయనకు ఘనంగా అభినంధనలతో పాటు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 11.30 గంటలకు స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణము లోని వి.సి ఛాంబర్ నందు జరిగిన అభినందనల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉద్యోగులు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి. ఈ ప్రొఫెసర్ సోమ శేఖర, ఏ.సి.ఈ డాక్టర్ భారతి దేవి, డీన్ అకాడమీక్స్ డాక్టర్ గంగాధర్, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్‌తో బాటు బోధన, బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్, గ్యాస్ పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి: జెసి


ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రేషన్, ఎల్పీజీ గ్యాస్ పంపిణీ విషయంలో ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ డీలర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ సమావేశం హాలులో ఎల్పీజీ గ్యాస్, పెట్రోల్ బంకుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. డెలివరీపై ఐవీఆర్ఎస్ సంతృప్తి చెందారా, నిత్యావసర వస్తువుల నాణ్యత, డెలివరీ బాయ్ అవినీతికి పాల్పడుతున్నారా వంటి ప్రశ్నావళికి అనుగుణంగా లబ్దిదారుని నుంచి ప్రతి స్పందనలను నిరంతరం సేకరించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల సంతృప్తి భాగానే ఉన్నప్పటికీ కొన్నిచోట్ల వెనుకబడినట్టు వస్తున్నాయని, వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. ఎల్పీజీ డీలర్లకు ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని, దీపం–2 డెలివరీ బాగుందా, డెలివరీ బాయ్స్ ఉచితంగా ఇస్తున్నారా.. డబ్బులు డిమాండ్ చేస్తున్నారా.. వంటి అంశాలపై ఆరా తీశారు. ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి యస్.పద్మశ్రీ, సహాయ సరఫరా అధికారి ఐ. పుల్లయ్య, గ్యాస్, ఆయిల్స్ సేల్స్ అధికారులు సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఫీజు రీఎంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయి కుమార్ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 6వేల 4వందల కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77ను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని మంగళవారం కనిగిరిలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ కనిగిరి పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వ హించిన ధర్నాలో పాల్గొని ఏఐఎస్ఎఫ్ తరపున ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసే జీవో నెంబర్ 77ను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాధిక్ బాబు, కార్తీక్, శివకుమార్, రంజిత్, క్రాంతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నియోజకవర్గ కార్యదర్శి షేక్ తాహిద్ భాష, పట్టణ సమితి కార్యదర్శి సయ్యద్ ఇఫ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందని కొత్తపట్నం ఎస్సై వేముల సుధాకర్ తెలిపారు. మంగళవారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తమ తెలివితేటలతో వాటి నుంచి తప్పించుకోవచ్చని సూచించారు.

# ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయం వాడాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం పురపాలక సంఘము కార్యాలయంలో దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నిత్యావసరాల నిమిత్తం ప్లాస్టిక్ నకు ప్రత్యామ్నాయంగా వివిధ రకాల సంచులు, ప్రకృతి వనరులు వినియోగం గురించి అవగాహన కల్పించారు. మునిసిపల్ కమీషనర్ పిల్లి కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయ విక్రయాలు, రవాణా, నిల్వ తదితర అన్ని అంశాలపై కఠిన చర్యలు అమలు చేయనున్నట్లు తెలిపారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరుగుతున్న హాని గురించి ప్రజలందరూ అవగాహన





పెంచుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార గుడ్డ సంచులను ప్రతిరోజు కూరగాయలు ఇతర సరుకుల కోసం వాడుకుంటూ పర్యావరణహితానికై తోడ్పడాలని సూచించారు. ప్రత్యేక బృందాల ద్వారా దుకాణాలు, గోదాములు ఆకస్మిక దాడులను నిర్వహించి భారీ జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పి 4 నీడ్ అసెస్మెంట్ సర్వే గురించి అవగాహన కల్పించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని తెలియజేశారు. కనిగిరి పురపాలకసంఘం పరిధిలో ఎక్కువ మంది మార్గదర్శకులు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో దుకాణ యజమానులు తదితరులు టి.గోవిందరావు, పవన్ కుమార్, రమేష్ బాబు, బి.సత్యం, సురేష్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.



## మురుగు సమస్య పరిష్కరించాలి

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని పేరాల మసీదు రోడ్డులో మురుగు డ్రైనేజీ నిర్మించి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. మంగళవారం పేరాల కారంచేడు గేటు వద్ద రోడ్డుపై నిలిచిన మురుగునీటిపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. సందర్భంగా జిలాని మాట్లాడుతూ గత కొన్నేళ్లగా కారంచేడు గేటు టర్నింగ్ పాయింట్ లో రోడ్డుపై మురుగునీరు చేరడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. ఇక వర్షాలు పడుతున్న సమయంలో రోడ్డు చెరువుల మారుతుందని దీనికి తోడు ఇళ్లల్లోకి మురుగునీరంతా చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆరోపించారు. గత పాలకులు కాలవలు నిర్మించాలని హడావిడి వదిలేసారని, దీంతో ప్రధానంగా మురుగు పారుదలకు కాలువలు లేకపోవడంతోనే ఈ సమస్య ప్రజలను వేధిస్తుందన్నారు. కార్యక్రమంలో షేక్ రబ్బాని, షేక్ అబ్దుల్ ఖాదర్, ఇబ్రహీం, బాజీ, సూరిబాబు, గంగయ్య, శ్రీను పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యాభివృద్ధికి సహకారం అందించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమని ఎంఇఓ ప్రసాదరావు అన్నారు.మంగళవారం మండలకేంద్రమైన సిఎస్‌పురం ఎస్టీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల పియంసి చైర్మన్ బి.సాయిలక్ష్మి, సురేష్ దంపతులు సుమారు 60మంది విద్యార్థులకు నోటుబుక్స్, జామెంట్రీ బాక్సులు, రాతపుస్తకాలు, పెన్నులు, వాటర్ బాటిల్స్ తదితర విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్కిపోగు ఆంథోనీ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన మౌళికవసతులు కల్పించడం అందులో భాగంగా విద్యార్థుల చదువుకు స్టడీమెటీరియల్ అందించడం అభినందనీయమని దాతలు బి.సాయిలక్ష్మి సురేష్ దంపతులకు అభినందనలు తెలుపుతున్నట్లు అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదువుకుని గ్రామానికి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట శ్రీనివాసులు, డి.పున్నమ్మ, అరుణ, టిడిపి నేత కె.యేసుదాసు, స్థానికులు పాల్గొన్నారు.



## పెండింగ్ చలానాల స్పెషల్ డ్రైవ్

మార్కాపురం,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐ ఎం.సైదుబాబు, ఎం.రాజ మోహన్ రావు, రూరల్ ఎస్ఐ అంకమ రావు, సర్కిల్ సిబ్బంది మంగళవారం పట్టణంలో సాయంత్రం 4 గంటలకు మార్కాపురం పట్టణంలోని పాలు ప్రాంతాలలో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలానాలు మొత్తం 106 కేసులలో రూ.22,440లు జరిమానా, 2 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అలాగే ఐదు మోటర్ బైక్‌లకు మాడిఫైడ్ సైలెన్సర్లు మార్పించడం జరిగింది. 8 మోటార్ వాహనాలకు నంబర్ ప్లేట్ లేకపోతే కొత్తవి వేయించారు.

## అచ్యుతానందన్‌కి సిపిఎం ఘననివాళి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలపై పోరాడే నేత, వి.ఎస్.అచ్యుతానందన్ అని సిపియం దరిశి నాయకులు తాండవ రంగారావు అన్నారు. దరిశి సుందరయ్య భవనంలో జరిగిన సంతాప , నివాళులు కార్యక్రమంలో మాట్లాడుతూ పేదరికంతో కార్మికునిగా మారి 14 సంవత్సరాల చిన్నతనంలోనే పార్టీలోకి వచ్చిన ఆయన 1946 ప్రాంతంలో ఉన్నప్ప వాయలార్ రైతాంగ పోరాటంలో పాల్గొని తిరుగులేని నాయకుడిగా ఎదిగారని ఆయన లేని లోటు పార్టీకి పూడ్చలేనిదని ఆయన 1962లో సిపియం ఏర్పడినప్పుడు సిపిఐ నుంచి బయటకు వచ్చిన 32 మందిలో ఒకరని సిపియం కేరళ లో నిర్మించడంలో నిర్విరామంగా కృషి చేశారని, కేరళ ని ఐటి రంగంలో నిలపడంలో ఆయన ముఖ్యమంత్రి గా కంపెనీలను తెచ్చి నిరుద్యోగ సమస్యను పరిష్కరించం చేశారని, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006-11 మధ్యకాలంలో ఆయన కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని అన్నారు. ఆయన చిత్రపటానికి సిపియం నాయకులు యం.యలమందారెడ్డి పూలమాలలు వేయగా, సంతాప సూచికంగా కార్యకర్తలందరూ ఒక నిమిషం మౌనం పాటించి విప్లవజోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపియం దరిశి మండల కార్యదర్శి సంధు వెంకటేశ్వరరావు, శాఖ కార్యదర్శులు ఉప్పు నారాయణ, చిట్లా ఆదినారాయణ, షేక్ కాలే బాషా, గర్నిపూడి జాన్ సామ్యేల్, కాంతరావు, బలుమూరి అంజిబాబు, జాలా సుశీలా, వెంకయ్య, సుదర్శనం పాల్గొన్నారు.




## నేటితో ముగియనున్న అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని తిప్పాయపాలెం, మాల్యవంతునిపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాని సంబంధిచి అర్హులై ఉండి జాబితా నందు పేర్లు రానివారు ఈనెల 23 తారీకు లోపు రైతు సేవ కేంద్రంను సంప్రదించి గ్రీవెన్స్ నమోదు చేసుకోగలరు అని తెలియజేశారు. అదేవిధంగా పంట సాగుచేసి ప్రతి రైతు పంటల భీమా పథకం కింద మీ పేరును నమోదు చేసుకోగలరు అని తెలియజేసారు. భూసారా పరీక్షఫలితల ఆధారంగా ఎరువులు ఉపయోగించుకోవాలని తెలియ జేశారు. ఉద్యానవన శాఖ అధికారి డి.రమేష్ మాట్లాడుతు ఉద్యానవన డిపార్ట్మెంట్ వారు అందించు రాయితీ వివరాలు గురించి తెలియ పరిచారు. సమావేశం అనంతరం వంగపంటను పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. 100 శాతం సబ్సిడీ కింద ఇచ్చినటువంటి మినుములు, కందులు కొంతమంది రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిప్పాయపాలెం, మాల్యవంతునిపాడు వివిఏలు, ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## డెంగ్యూపై విద్యార్థులకు అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మోడల్ స్కూల్ మల్లికార్జున పురం, వై.చెర్లోపల్లి, పిహెచ్సి కొర్రపోలు నందు బాల బాలికలకు అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా మలేరియా అధికారి ఎన్.మధుసూదన్ రావు ఆధ్వర్యంలో డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా మోడల్.స్కూల్ మల్లికార్జున పురం నందు విద్యార్థినులకు డెంగ్యూపై అవగాహన కల్పించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపి హెచ్‌వి బి.విల్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా మూడు విషయాలు గుర్తించుకోవాలని వాటిలో నిల్వ నీటిని గుర్తించడం, వాటిని శుభ్రపరచడం, నీటి నిల్వలకు మూతలు పెట్టడం చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతానని, దోమలు మనుగడకు అనువైన ప్రదేశాలను తొలగిస్తూ డెంగ్యూ వ్యాప్తిని అరికడతారు. డెంగ్యూ లక్షణాలు



గుర్తించినప్పుడు వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ డెంగ్యూ నిర్మూలనకు కృషి చేస్తాను అని ఆయన విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీహెచ్ఈఓ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత అని అన్నారు. చెంచుగూడెంలో జ్వరం పట్ల చెంచులకు పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం గూడెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ఎంపిహెచ్‌వి మూగమ్మ, ఆశ వర్కర్స్ ఏ.లక్ష్మీదేవి, మరియమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

ఉలవపాడు మేజర్ న్యూస్ నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య, ఏఎంఓ సుధీర్‌బాబు ఉలవ పాడు లోని మండల విద్యాశాఖాధికారి కార్యాల యాన్ని మంగళవారం తనిఖీ చేశారు. అనం తరం కరేడులోని కెజిబివిని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో సంభాషించారు. వారి భోజన సదుపాయాలు, ఆహార నాణ్యత పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. విద్యాంజలి, విద్యా శక్తి కార్యక్రమాల అమలుతీరును వారు పరిశీలిం చారు.



## ఎగువ చెర్లోపల్లి, చిలకచర్ల గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచర్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు (రె), యర్రగొండపాలెం ఈ.వెంకట రమణ పాల్గొని రైతులకు పత్తి పంటపై ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ పోసకాల యాజమాన్యం, సస్య రక్షణ చెర్యలు గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, ఎఫ్ఎన్ఎస్ మినికిట్స్, కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ టిపి మార్కెటింగ్ శాఖ, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు: ఎస్సై శివకుమార్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చందోలు జడ్పీ హైస్కూల్లో మంగళవారం మాదకద్రవ్యాలు డ్రగ్స్ వినియోగంపై శక్తి యాప్ గురించి చందోలు ఎస్సై మర్రి శివ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండి మీ విలువైన ధనాన్ని కాపాడుకోండి. అత్యాశలకు పోయి సైబర్ నేరాలలో బాధితులు అవ్వద్దు అని గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలు, శిక్షలు, అలాగే సైబర్ నేరాలు బెట్టింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ సమాజంలో యువత చాలా ముఖ్యమని, యువత మంచి నడవడితో ఉంటే సమాజం అభివృద్ధి వైపు



నడుస్తుందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి వారి ధనాన్ని కాజేస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రజలు అత్యాశ, భయాందోళనలను ఆసరాగా చేసుకొని ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ ల ద్వారా జరిగే మోసాల గురించి, ఓటిపి, ఎస్ఎంఎస్, డిజిటల్ అరెస్ట్, ప్రభుత్వ స్కీం ద్వారా, వివిధ ఆన్లైన్ లింకుల వలన జరిగే నేరాలు గురించి, ఫోన్లు చేసి లింకులు పంపించి క్లిక్ చేయమనే మోసాలు, క్యూఆర్ కోడ్ స్కానింగ్ మోసాల గురించి, కేవైసీ అప్డేట్ చేస్తామని చేసే మోసాల గురించి, జాబులు ఇప్పిస్తాం అని నమ్మించి మోసం చేసే వారి గురించి ఇతర స్కామ్ ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు, ఎవరైనా సైబర్ నేరాల వల్ల నగదు పోగొట్టుకున్నప్పుడు భయభ్రాంతులకి లోనవకుండా తక్షణసమయంలో గోల్డెన్ అవర్ విషయాన్నీ వెంటనే 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. గంజాయి మాదకద్రవ్యాలు వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఒక్క సారి డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే వాటి నుండి బయట పడడం అంత సులువు కాదన్నారు.




## విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిల్స్ పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: జాతీయ జెండా దినోత్సవ సందర్భంగా నేటి బాలలే రేపటి పౌరులుగా భావించి ఇదే స్కూల్లో ఉన్నత విద్యాభ్యసించే ఈ స్కూలుకు రోటరీ ప్రెసిడెంట్ హోదాలో మాదాల సాంబశివరావు బాల బాలికలకు భవిష్యత్తులో మీరు కూడా మంచిగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని చెప్పారు. అదేవిధంగా గుంటుపల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపి స్కూల్) నందు అమర్నేని శ్రీనివాసరావు సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు 43 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్, ఎరైజర్ అందజేశారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదాల సాంబశివరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు,రోటరీ సభ్యుడు చల్లగుండ్ల శ్రీనివాసరావు, స్కూల్ హెడ్ మాస్టర్ కోపూరి ఏడుకొండలు, టీచర్ వంకాయలపాటి వెంకట రామాంజలి, కొర్రపాటి కిషోర్ బాబు రిటైర్డ్ ఆర్మీ పాల్గొన్నారు.

## రైతులు తెగుళ్లపై అవగాహన కలిగి ఉండాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటాగుండ్ల ముప్పాళ్ళపాడు రైత కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి. రవి కుమార్ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి.శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మినుము, అలసంద పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఉద్యానాధికారి విష్ణుప్రియ ఉద్యాన శాఖ లోని పథకాలు, నిమ్మ, కూరగాయ పంటలలో చీడ పీడల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు వరి, కంది, మినుము, సజ్జ పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల కరపత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దిరిశనం వెంకటేశ్వర్ల రెడ్డి, దేవి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి,చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనశుద్ధి చేసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు విత్తన శుద్ధి చేసుకుని మంచి విత్తనాలు నాటుకోవాలని వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు కోరారు. ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి, పసుపుగల్లు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిఏ. తిరుమల రావు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులందరూ విత్తన శుద్ధి చేసిన మంచి విత్తనాలను నాటుకోవాలన్నారు. రైతులందరూ వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ పంట నమోదు చేయించుకోవాలని కోరారు. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత వీఆర్వోని కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని, బ్యాంకు ద్వారా పంట రుణాలు పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్క రైతు అన్నదాత సుఖీభవ పథకానికి ఈ-కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన రైతుల వివరాలు ఉన్నాయి. పేర్లు లేని రైతులందరూ అర్జీలు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకునికి ఈనెల 23వ తేదీ లోపు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్ర, గ్రామ ఉద్యానవన శాఖ సహాయకులు సువర్చల, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు'

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాలను అమలు చేస్తోందని మండల తెదేపా నాయ కులు అన్నారు.



మండలంలోని చిన్నగంజాం గ్రామంలోని 274 బూత్ కన్వీనర్ ధర్మవరపు యేసు నారాయణ ఆధ్వర్యంలో మహాలక్ష్మి కాలనీ, ఇస్లాం పేట నందు సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా కూటమి నాయకులు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కార్యదర్శి అబ్దుల్ కలాం ఆజాద్, బూత్ కన్వీనర్ ధర్మవరపు యేసు నారాయణ, తుమ్మల పంట జయరావు, చేవూరి రవణమ్మ, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, శిఖరం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అనురాధ పుట్టినరోజు వేడుకలు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ మహిళా కార్యదర్శి సోమరౌతు అనురాధ పుట్టినరోజు వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేమూరు మండలం కుచ్చళ్ళపాడు గ్రామంలో తన స్వగృహంలో జరిగింది. అనురాధ జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేయటమే కాక అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. పార్టీ ఆవిర్భావం నుండి ఆమె వేమూరు నియోజకవర్గం లోనే కాక ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందారు. గత ఏడాది జరిగిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వం గెలుపే లక్ష్యంగా పనిచేశారు. ఈమె పుట్టినరోజు వేడుకలకు నియోజకవర్గం లోనే కాక రాష్ట్రంలో ఆయా జిల్లాల నుండి పలువురు జనసేన పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళను కాపాడిన వన్ టౌన్ పోలీసులు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడుతున్న ఓ మహిళను చీరాల వన్ టౌన్ పోలీసులు రక్షించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. చీరాల పట్టణంలోని గంజి పాలెంకు చెందిన వివాహిత మహిళ అమల ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడేందుకు ఇంట్లో నుండి బయటికి రావడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినప్పటికీ ఆమె కనబడకపో వడంతో చీరాల వన్ టౌన్ పోలీసులను ఆశ్రయి ంచారు. కేసు నమోదు చేసిన సీఐ సుబ్బారావు ఆధునిక టెక్నాలజీ సాయంతో చీరాల వేట



పాలెం మధ్య రైల్వే ట్రాక్‌పై జల్లెడ పట్టి వేట పాలెం రైల్వేస్టేషన్ వద్ద అమల అనే మహి ళను గుర్తించారు. ఆత్మహత్యకు పాల్పడుతున్న ఆమెను కాపాడి సురక్షితంగా కుటుంబ సభ్యుల కు అప్పగించారు. మహిళ కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## పేదల స్థితిగతుల మెరుగు కోసం బంగారు కుటుంబాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేదల స్థితిగతులను మెరుగుపరిచేందుకే బంగారు కుటుంబం లక్ష్యమని ఆర్ డి ఓ గ్లోరియా అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో బంగారుకుటుంబాలు, మార్గదర్శకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లోరియా మాట్లాడుతూ గ్రామంలో 57 మంది లబ్దిదారులు ఉండగా 8 మంది మార్గదర్శకులుగా ఉన్నారు. బంగారుకుటుంబాలను దత్తత తీసుకొన్న మార్గదర్శకులకు ఆర్ డి ఓ గ్లోరియా, డిపిఒ కెవిఎల్ ప్రభాకరరావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, విద్యాశాఖాధికారి నంబూరి విజయశ్రీ, డిటి శ్రీదేవి, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసరావు, కార్యదర్శి షాహిని, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు మాదా శ్రీనివాసరావు, మునిపల్లి చిన్న, గరిగంటి శ్రీనివాసరావు, ఎం.రమేష్ బాబు, సాయన రాంబాబు, గుర్రాల వెంకట రామారావు, నాగఅంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: సిఐ సుబ్బారావు

చీరాల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల పట్టణంలోని భాష్యం స్కూల్ లోని విద్యార్థులకు శక్తి యాప్, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ గురించి చీరాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళల భద్రత కొరకు రూపొందించబడి oదన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో చిక్కుకున్న విద్యార్థినిలు యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు నిమిషాల వ్యవధిలో ఆ ప్రదేశానికి చేరుకొని



రక్షణ కల్పిస్తారన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ హరిబాబు, ఇతర పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రెండు రోజుల పాటు వర్షాల హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో కాలువ కట్టల మీద ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు తెలిపారు. కర్లపాలెం లంకలాల్వ కట్టపై ఉంటున్న గృహాలను సందర్శించి వారికి పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులలో తుపాను షల్టర్ కు తరలిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం గ్రామకమిటీ అధ్యక్షులు,కె.యస్.యస్.ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు సమన్వయంతో తమకు కేటాయించిన 60కుటుంబాలకు వెళ్ళి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచే యాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి టిడిపి కుటుంబసభ్యులకు సూచించారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం అనంతరం మండల నాయకులు కార్యకర్తలు టిడిపి కుటుంబసభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన ప్రతికార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అధిష్ఠానం ఆదేశాలను ప్రతిఒక్కరు పాటించి పార్టీకార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం గ్రామాల్లో సమన్వయంతో నిర్వహించి అధిష్టానం సూచించిన మేరకు లక్ష్యాన్ని బాధ్యతగా పూర్తి చేయాలని అంతేకాకుండా గ్రామాల్లో వర్గాలు లేకుండా ఐకమత్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, చెరుకుపల్లె తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, యన్.సి. మాలకొండయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, పోకల మాలకొండయ్య, కామనబోయిన వెంకటస్వామి, రేనాటి వెంకటేశ్వర్లు, కె.వెంకటకొండయ్య, లాయర్ శ్రీను, షేక్ రజ్జాబ్, దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగ్ని ఆస్త్రం తయారు చేస్తున్న వ్యవసాయ అధికారి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయాన్ని అందరూ అవలంబించి ఆరోగ్యవంతమైన, నాణ్యమైన, పంటలు పకృతి వ్యవసాయం ద్వారా మాత్రమే సాధ్యమని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు తెలియజేశారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలములోని కూచినపూడి, గరువుపాలెం గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు పకృతి వ్యవసాయాన్ని అవలంబించి పంటలు పండించాలన్నారు. వ్యవసాయ పద్ధతులు పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన పంటలు పండుతాయి అన్నారు. ఈ సందర్భంగా లింగినేనివారిపాలెంలో నారుమడులను పరిశీలించి ఎక్కువగా ఉన్న నీటిని వెంటనే బయటికి పంపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది బళ్ళు ఆశీర్వాదం, మండల కోఆర్డినేటర్ అగ్ని ఆస్త్రం తయారీ విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, ఏ ఈ ఓ లు ఎన్ .జాన్ బీ, కే .వరప్రసాద్, వి ఎఎలు, రైతులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి రోజాపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

చీరాల, మేజర్‌న్యూస్: వైసిపి మాజీ మంత్రి ఆర్కె రోజా కూటమి ప్రజాప్రతినిధులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ చీరాలలో కూటమి మహిళ నాయకురాల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రోజాపై చర్యలు తీసుకోవాలంటూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. సభ్య సమాజంలో మహిళలు తలవంచుకునే విధంగా రోజా చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని ఆరోపించారు. రోజాపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొమ్మనబోయిన రజిని, కారంపూడి పద్మని, భవాని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహితంగా చీరాలను తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ రహిత చీరాలగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య అన్నారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో పట్టణంలోని వివిధ వ్యాపార వర్గాల ప్రతినిధులతో చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్లాస్టిక్ నిషేధం ,పి4 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ చీరాలలో ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపార వర్గాలు చేపట్టాల్సిన అనేక అంశాల పై చర్చించారు. ఈ అంశం పైనే వ్యాపారుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వ్యాపారులకు ఇబ్బంది తలెత్తకుండా ఇదే క్రమంలో ప్రజలకు ప్లాస్టిక్ నుంచి అవగాహన కల్పించేలా దశల వారీగా ప్లాస్టిక్ ను నిషేధించాలని సూచించారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి4 పై సమీక్ష చేపట్టారు. సమాజంలో ఆర్థికంగా వెసులుబాటు వున్నా వ్యాపారాలు ,ఉద్యోగులు బంగారు కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్నారు. తద్వారా ఆర్థిక అసమానాలతులు రూపుమాపొచ్చన్నారు. సమావేశంలో చీరాల మున్సిపల్ చేర్మెన్ మించాలా సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కమిషనర్ అబ్దుల్ రషీద్, సిఐ సుబ్బారావు, పలువురు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ వీర్లంకమ్మ తల్లికి సారె సమర్పించిన సర్పంచ్ దంపతులు

కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మండలం నాగరాజు పాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కోదండరామస్వామి వారిని రెడ్డి సంఘం నాయకులు తుమ్మ పోలి రెడ్డి దంపతులు,గ్రామ సర్పంచ్ మస్తాన్ బి ఖాసీం దంపతులు దర్శించుకున్నారు. ఆషాఢమాసంను పురస్కరించుకుని గ్రామ దేవత వీర్లంకమ్మ తల్లికి సారె, పసుపుకుంకుమలు సమర్పించారు.నూతన వీర్లంకమ్మ తల్లి గుడి నిర్మాణంకు సహకరిస్తామని ఇరువురు దంపతులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుగంగవరం, దర్శి లతో పాలు పలు ప్రాంతాలలో దర్శి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ అకస్మిక తనిఖీలు నిర్వహి ంచారు. పర్మిట్స్, సరియైన ధృవ పత్రాలు లేని పలు వాహనలను రూ.1.06 లక్షలు అపరాధ రుసుం విధించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు పాటుపడాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి అధికారులు సమిష్టిగా చిత్త శుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. త్వరలో అసెంబ్లీ సమావే శాలు జరుగుతున్న దృష్ట్యా నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రహదా రులు అభివృద్ధి, ఇరిగేషన్ చెరువులు సంబం ధించి పెండింగ్ బిల్లులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాటి అభివృద్ధికి సంభందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని శాఖల్లోని సిబ్బంది కొరత గురుంచి తెలుసుకొని వివరాలు అందజేయాలని అధికారులకు సూచి ంచారు. మున్సిపాలిటీ అభివృద్ధి, పశువైద్యశా లలు, పాఠశాలలు, మంచి నీటి సమస్య తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో పిఆర్, ఆర్ డబ్ల్యూఎస్, ఇరిగేషన్ డీఈలు శ్రీధర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, ట్రాన్స్కో ఈఈ ఉమాకాంత్, డిప్యూటీ డిఎమ్ హెచ్‌ఓ ఏ.సృజన, ,మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమో హన్ రెడ్డి, ఏఈలు పవన్ కుమార్, తిరుపా లయ్య, బ్రహ్మయ్య, మస్తాన్ వలి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొగుళ్లూరులో 'సుపరిపాలనలో తొలి అడుగు'



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మొగళ్ళూరు పంచాయతీలోని మొగళ్లూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగం డోర్ టూ డోర్ తిరగే కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంసీ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తి రెడ్డి వెంకట రెడ్డి పాల్గొన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు బైసాని సుబ్రమణ్యం, బూత్ కన్వీనర్ సోమిశెట్టి వెంకట సుబ్బారావు, బూత్ కో కన్వీనర్ నరసింహనాయుడు, షేక్ మౌలానా ఆజాద్, పల్నాటి గోపాల్ రెడ్డి, దాదిబోయిన సిద్దయ్య, తమ్మినేని తిరుపతి రెడ్డి, బింగినపల్లి సిద్దు హుస్సేన్, షేక్ అహ్మద్, శోభిరాల వేణు, నిట్టూరు చిన్న కొండయ్య, కాకునూరి నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితా ప్రదర్శన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్ పంటలకు సంభందించి వేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద భీమారుసుం చెల్లించి నమోదు చేసుకోవాలని అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారుల జాబితా సచివాలయంలో అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబు అన్నారు. మంగళవారం మండలంలో చింతలపాలెం, కొండబోయినపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించిన ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్ సీజనుకు జిల్లాలో కంది,వరి,సజ్జ,మిర్చి, నువ్వులు, పత్తి పంటలను అధికారులు ఎంపిక చేసినట్లు రైతులు భీమాచెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు రైతుసేవాకేంద్రంలో వ్యవసాయ ఉద్యాన సహాయకులను సంప్రదించి పంట సాగుహక్కు పత్రం తీసుకుని ఆధార్ కార్డు, పట్టాదారు, బ్యాంకు పాసుపుస్తకాల జిరాక్సులు అదేవిధంగా ఆధార్ లింకు ఉన్న ఫోన్ నెంబర్ తీసుకుని మీసేవా కేంద్రాల్లో భీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపి ణీ చేస్తున్నట్లు కావలసిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో సం ప్రదించాలని ఏవో రైతులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏఓ మధుబాబు, ఎఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసా య సహాయకులు ఎన్.రమేష్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు దూబగుంటలో శివశంకర్ ముందడుగు



పామూరు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించగలిగారు అంటే అది ఆయన చూపిన పరిపాలనా పటిమ వల్లే అని టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. దూబగుంట గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దయండే శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమాన్ని దూబగుంట గ్రామ టిడిపి అధ్యక్షుడు దయిండే శివశంకర్ సమర్థంగా నిర్వహించారు. దూబగుంట పంచాయతీ పరిధిలో శివశంకర్ పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల పట్ల సేవాభావం ప్రాశంసనీయమైనవి. గ్రామంలో ఏ సమస్య వచ్చినా స్పందించి అధికారులను కలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చారు. పార్టీకి శ్రమించి పేరు తెచ్చే నాయకుడు శివశంకర్ అని కార్యకర్తలు గర్వంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) గుంటు పల్లి శ్రీనివాసులు, తిరుపతయ్య, ప్రభాకర్, పోతురాజు వెంకట్రావు,జాజం నాగేశ్వరరావు, కందుల క్రిష్టారెడ్డి, నర్సారెడ్డి, మల్లికార్జున, దానయ్య,శ్రీను, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే అమ్మవారికి శాకాంబరి అలంకార పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో స్వయంభూగా వెలసిన సుప్రసిద్ధమైన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఆషాడ మాస మాస శివరాత్రిని పురస్కరించుకుని స్వామివారికి ఘటాభిషేకం అమ్మవారికి శాకంబరీ అలంకారంతో పూజలు నిర్వహించడంతోపాటు పసుపు కుంకుమలు సారె కార్యక్రమం బుధవారం ఉదయం 8 గంటల నుండి గ్రామంలోని అమ్మవారి విడిది గృహం నుండి మేళ తాళాలతో ఆనంద ఉత్సాహాలతో మహిళలంతా పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, కోదండరామస్వామి భక్త బృందము పట్టాభిరామస్వామి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి భక్త బృందం శ్రీ పోలేరమ్మ అమ్మవారి భక్త బృందం, శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి బృందము, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి శ్రీ మద్విరాట్ పోతులూరి బ్రహ్మంగారి భక్త బృందములచే ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కార్యనిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయవలిసిందిగా నిర్వాహకులు కోరారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

## బాబు షూరిటీ, మోసం గ్యారంటీ మండల కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా



పొదిలి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక దర్శి రోడ్డులోని శ్రీ మంజునాథ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బాబు షూరిటీ ,మోసం గ్యారెంటీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు అలివిగాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం, అనంతరం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని చెప్పారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఇన్చార్జి అన్నా రాంబాబుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు పనిచేస్తానని అన్నా హామీ ఇచ్చారు. సమా వేశంలో నగర పంచాయతీ అధ్యక్షులు సానికోము శ్రీనివాసరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణారెడ్డి, వై.వెంకటేశ్వర్లు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, ఫస్ట్ కాంటాక్ట్ కల్లం సుబ్బారెడ్డి మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, మాజీ శివాలయం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, మాజీ మండల కన్వీనర్ జి.శ్రీనివాసులు, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పూల గొర్ల శ్రీనివాస్ యాదవ్, ఓబులక్కపల్లి సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు వర్షం ఫిరోజ్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బాని, మండల నాయకులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గుజ్జుల గిరిబాబు రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్వలి, మాజీ వార్డు సభ్యులు ముల్ల బాష,కలశం అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, వైకాపానాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో శ్రీ హర్షిణి విద్యార్థుల అద్భుత ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూని వర్సిటీ పరిధిలో నాలుగవ సెమిస్టర్ ఫలితాలు సోమవారం విడుదల అయినాయి. అందులో శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి విజయ ఢంకా మోగించారు. బిసిఏ విభాగంలో కే.మేఘన 9.46 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, కే. సాత్విక 9.40 పాయింట్లతో రెండవ స్థానం మరియు కే రత్న కృప 8.97 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బిఎస్సి కంప్యూటర్స్ విభాగంలో జి. దీపిక 9.51 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. ఎస్.కె రేష్మ 9.33 పాయింట్లతో రెండవ స్థానం, వై హరిప్రియ 9.24 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీకాం కంప్యూటర్స్ విభాగంలో ఏ కార్తీక్, ఎస్.కె అబ్దుల్ రహీం 8.53 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, ఎన్ విష్ణు ప్రియ 8.50 పాయింట్లతో రెండవ స్థానం, జి. ఉమ 8.48 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ ఆక్వా కల్చర్ విభాగంలో పి నవీన్ కుమార్ 9.11 పాయింట్లతో మొదటి స్థానం, డి స్రవంతి 8.90 పాయింట్లు రెండవ స్థానం, ఎం. జోష్ణ, భాగ్యరాజు 8.84 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో బి. కుమారి 8.56 పాయింట్లతో మొదటి స్థానం, బి. మహాలక్ష్మి 8.43పాయింట్లతో రెండవ స్థానం, యశ్వంత్ రెడ్డి 8.39 గ్రేడ్ పాయింట్లతో మూడవ స్థానం సాధించారు.

బిబిఏ విభాగంలో వీ. జాహ్నవి 8.21 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, లహరి 8.03 పాయింట్లతో రెండవ స్థానం, అఖిలేశ్వరి 7. 97 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ జువాలజీ విభాగంలో ఎస్.కె జిరిష్మా బేగం 8.98లతో మొదటి స్థానం, నికితరయ్య 8.80 పాయింట్లతో రెండవ స్థానం, సాయి లక్ష్మి 8.70 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో జి గోవిందమ్మ 8.39 పాయింట్లతో మొదటి స్థానం, ప్రవీణ్ కుమార్ 8.28 పాయింట్లతో రెండవ స్థానం, పార్వతి 8.03 గ్రేడ్ పాయింట్లలో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ బోటనీ విభాగంలో జాహ్నవి 8.21 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, భాను సామ్యూల్ 8.02 పాయింట్లతో రెండవ స్థానం, అఖిలేశ్వరి 7.97 లతో మూడవ స్థానం సాధించారు. బిఏ విభాగంలో కే తేజశ్రీ 9.11 పాయింట్లతో మొదటి స్థానం, సమీరా పటేల్ 8.99 పాయింట్లు రెండవ స్థానం, వెంకటలక్ష్మి 8.97 లతో మూడవ స్థానం సాధించారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని మరియు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌కు కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధిరీష్, ప్రతాప్, శంకర్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్‌కు ఘన నివాళులు




చీమకుర్తి, మేజర్న్యూస్: కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతా నందన్(101)ఏళ్ల వయసులో మరణించడం కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని వారి చిత్రపటానికి పంగు లూరి కృష్ణయ్య భవనంలో సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకట్రావు పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ రాజకీయ చరిత్రలో వి ఎస్ ప్రత్యేక స్థానము, ప్రజల పక్షాన నిలిచి, ప్రజల హృదయాల్లో ఉన్న నేతల్లో ఒకరుగా విఎస్ తన జీవితాన్ని కొనసాగించారని, కేరళ ప్రజల మనసుల్లో విప్లవాత్మక వెలుగులుగా నిలిచిన ప్రముఖ నేతని కొనియాడారు 17 సంవత్సరాల వయసులోనే ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చేరి 1964లో%ఎజూఎ% కేంద్ర కమిటీ సభ్యులుగాను 1985లో పొలిట్ బ్యూరో సభ్యులుగా 2006–2011 కేరళ ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలు మన్నలు పొందినారని అన్నారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మండల నాయకులు టీ.రామారావు, సిహెచ్ కొండయ్య,పద్మ,కొండలు చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## గవినివారిపాలెం, వాడరేవు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: జిప్సం వాడటం వలన వేరుశనగలో దిగుబడి పెరుగుతుందని చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు టి.రత్నకుమారి మంగళవారం గవినివారిపాలెం, వాడరేవు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారి పలు సూచనలు చేశారు. వేరుశనగ పంట పూత దశలో మొక్కలు మదుళ్ళ దగ్గర ఎకరాకు 200 కేజీలు జిప్సం వాడుకోవాలని తద్వారా ఊడలు నేలలోకి బాగా దిగుతాయని సల్ఫర్, క్యాల్షియం అందుబాటులోకి రావడం వలన గింజలు నాణ్యత దిగుబడి బాగుంటాయని వివరించారు. జిల్లా వనరుల కేంద్రం బాపట్ల వ్యవసాయ అధికారి ఎం సరళరాణి పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం.సుబ్రహ్మణ్యం, గ్రామ వ్యవసాయ సహాయకులు కే.నీలిమ, స్థానిక రైతులు, మల్లవరపు తిరుపతి, అంకయ్య, నాగరాజు, సుబ్బారావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతా నాగులవరం, సూరేపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ముఖ్యఅతిథిగా సహాయ సీత నాగులవరం మరియు సూరేపల్లి గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమానికి వ్యవసాయ సంచాలకులు మార్కాపురం వారు డి.బాలాజీ నాయక్ రైతుల ఉద్దేశించి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మాట్లాడారు. ప్రస్తుతం పడిన వర్షాలకు పొలాలు పదునైనందున మెట్ట పంటలైన కంది, మినుము సాగు చేసుకోవాలని తెలియజేశారు. ప్రధాన పంటగా కందిని అంతర పంటగా మినుము పంటను సాగు చేసుకోవాలని తెలియజేశారు. నిరుద్యోగ యువతకు డ్రోన్ ఆపరేట్ చేయడానికి శిక్షణ ఇప్పించి వారి ద్వారా మండలంలో కావల సిన రైతులకు డ్రోన్ ద్వారా పురుగుమందులను పిచికారి చేయించుకోవచ్చని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కౌలు రైతులకు సిసిఆర్‌సి, ఖరీఫ్ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఈ– పంట నమోదు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, విఎఎ సయ్యద్ జిలాని, వెటర్నరీ అసిస్టెంట్ శ్వేత, సరికల్చర్ అసిస్టెంట్ సుధారాణి, ఎయంసి పొదిలి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆలూరు, గాదెపాలెంలో 'పొలం- పిలుస్తోంది'

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఆలూరు గాదె పాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి జి. కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జీ. కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ –పంట గురించి అందరూ రైతులు అవగాహన కలిగి ఉండాలని,ప్రతీ రైతు కూడా పంట నమోదు చేయించుకోవాలని, ఈ –పంట నమోదు కొరకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. శిరీష, మార్కెటింగ్ శాఖ నుండి కిషోర్, పశుసంవర్ధక శాఖ నుండి లక్ష్మణరావు,రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, బెట్టింగ్‌పై విద్యార్థులకు అవగాహన




తాళ్ళూరు, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండి మీ విలువైన ధనాన్ని కాపాడు కోవాలని స్థానిక ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు తెలిపారు. స్థానిక ఏబిసి హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు మాట్లాడుతూ సమాజంలో యువత చాలా ముఖ్యమని, యువత మంచి నడవడితో ఉంటే సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి వారి ధనాన్ని కాజేస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రజలు అత్యాశ, భయాందోనలను ఆసరాగా చేసుకొని ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ ట్విట్టర్‌ల ద్వారా జరిగే మోసాల గురించి, ఓటిపి, ఎస్ఎంఎస్, డిజిటల్ అరెస్ట్, ప్రభుత్వ స్కీం ద్వారా, వివిధ ఆన్లైన్ లింకుల వలన జరిగే నేరాలు గురించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు డైరెక్టర్ కాలేషా బాబు పాల్గొన్నారు.

# చట్టాలు అమలులో త్రిపురాంతకం పోలీస్ ముందంజ: సిఐ అస్సాను

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ కార్యాలయ పరిధిలోని త్రిపురాంతకం పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండి చట్టాన్ని అమలు చేయడంలో త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. అస్సాను అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో సీఐ అస్సాను మాట్లాడుతూ జిల్లా పోలీస్ ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం నేరాలను నియంత్రించడంలో చట్టాన్ని



అమలు చేయడంలో త్రిపురాంతకం పోలీసుల ఉద్యోగ బాధ్యతలు ప్రశంసనీయమని సీఐ అన్నారు. కాగా గ్రామాల్లో గంజాయి విక్రయాలు, జూదం, కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గ్రామాల్లో మైత్రి సదస్సులు పల్లెనిద్ర లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తద్వారా పోలీసులతో ప్రజలకు స్నేహం సంబంధాలు ఏర్పడతాయని దీంతో నేరాలను అదుపు చేసేందుకు వీలు కలుగుతుందని ఆయన అన్నారు ప్రభుత్వాన్ని బంతులకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై పోలీస్‌శాఖ పరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని కూడా సీఐ అస్సాను హెచ్చరించారు.

## కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలి

### చీమకుర్తి మండల వ్యవసాయ అధికారి భాస్కర్



చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలో మంచికలపాడు, తొర్రగుడిపాడు గ్రామాలలో "పొలంపిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల పైర్లను పూత దశలో కలియదున్నడం వలన అందులో ఉండే నత్రజని పోషకం ప్రధాన పంటలకు ఉపయోగపడి ప్రధాన పంటలలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని చూచించరు. రైతులకు పంటల బీమా గురించి వివరించి ఖరీఫ్ లో సాగు చేసిన రైతులు వరి:860 15ఆగస్టు లోపల కంది: 430, సజ్జ: 156,మినుము:205,ఎండు మిరప:4500,నువ్వులు:180 రూపాయలు 31జులై లోపల ఎకరానికి ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని చూచించరు. సజ్జ, వరి, పంటలలో పాటించ వలిసిన పద్ధతులు గురించి వివరించారు. అన్న దాత సుఖీభవ పథకం మరియు ఈ పంట నమోదు కార్యక్రమం గురించి వివరించారు. ఉద్యాన శాఖ అధికారి ధనలక్ష్మి ఉద్యాన శాఖ నుంచి అమలవుతున్న పథకాల గురించి వివరించడం జరిగింది కూరగాయలు సాగు చేస్తున్న రైతులకి హెక్టార్ కి 24000 మరియు పూలు సాగుకి హెక్టార్ కి 20,000 రూపాయలు అలాగే పండ్ల తోటలకి 40 శాతం రాయితీ లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విత్తనాలు కొనుగోలులో చేసేటప్పుడు రసీదు తప్పనిసరి

### దర్శి ఏ డి ఏ బాలాజీ నాయక్

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని దరిశి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ సూచించారు. మంగళవారం చినమనగుండం,గొట్లగట్టు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని, అదే విధంగా రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి అన్నారు. ప్రస్తుతము వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు.వ్యవసాయ అధికారి కే.ప్రకాష్ రావు మాట్లాడుతూ పంట చేసిన ప్రతి ఒక్కరు పంట నమోదు చేయించుకోవాలని, అప్పుడు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. త్వరలోనే రైతు సేవా కేంద్రాలలో ఎరువులు నిలువలు ఉంచుతామని తెలియజేశారు. రైతులు ఎరువులు కొనటానికి ఎక్కడికి వెళ్ళవలసిన అవసరం లేదని,మీ రైతు సేవా కేంద్రంలో ఉంచబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కట్టుకోవాలని, పొలం లేని వాళ్ళు సిసిఆర్సి కార్డులు తీసుకోవాలని అందరూ అన్నదాత సుఖీభవ కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రవికాంత్, వి ఏ ఏ మని కృష్ణ,విజయచంద్ర మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## పంచాయతీల అభివృద్ధి నిధులను దారి మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం

### చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ బాధ్యత వహించాలి

### – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సైదా



పొదిలి, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందని, గత డిసెంబర్ లో గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన 15 ఫైనాన్స్ నిధులు ఇప్పటికీ గ్రామ పంచాయతీ ఖాతాలకు జమ కాలేదనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా విమర్శించారు. మంగళవారం పొదిలిలో విలేకరుల తో మాట్లాడారు.నిధులు లేక గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, పారిశుద్ధ్యము లోపించిందని, రాష్ట్రంలో గత ఆరు నెలలగా జీతాలు లేక పంచాయతీ సిబ్బంది. పారిశుధ్య కార్మికులు. పస్తులుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయం పై నోరు విప్పాలనీ, 15 ఫైనాన్స్ నిధులు 1,121 కోట్ల రూపాయలు దారి మళ్లించడం సమంజసం కాదన్నారు. పారిశుధ్యం పూర్తిగా పడ కేసిందనీ అసలే! వర్షాకాలం గ్రామాలకు గ్రామాలే రోగాల బారిన పడి ప్రజలు మంచ్చాన పడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.జులై నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన 1000 కోట్ల రూపాయలు కూడా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో వచ్చే పరిస్థితి కనపడటం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వ సంవత్సర కాల పాలనలో గ్రామీణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందనీ, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం 15 ఫైనాన్స్ నిధులను గ్రామపంచాయతీ ఖాతాలకు జమ చేయాలని సైదా డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలు నిరోధానికి క్రమశిక్షణ కలిగిన విద్యకు ప్రాధాన్యతనివ్వండి




త్రిపురాంతకం, మేజర్ న్యూస్. విద్యార్థి దశ నుండి విద్యార్థినీ విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా విద్యను అభ్యసించినవి కాక అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సైబర్ నేరాలు సైతం అలవాటు పడకుండా మహిళ ల పట్ల గౌరవంగా మెలిగే విధంగా మంచి విద్యార్థులుగా ఎదగాలని కోరుతూ త్రిపురాంతకం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శివ బసవరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని మేడపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ బసవరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా ఎదగాలంటే గురువులను పెద్దలను గౌరవించాలి తప్పుడు అలవాట్లకు దూరంగా ఉండాలి అసాంఘిక కార్యకలాపాలకు కూడా దూరంగా ఉండి అందరికీ హేతువు చెప్పే విధంగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై శివ బసవ రాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




## వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నిర్మిద్దాం

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సమాజంలో సంపద సృష్టికి మూల కారకులైన వ్యవసాయ కార్మికుల హక్కుల రక్షణ కోసం సమరశీల ఉద్యమాలు సాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. మండలంలోని బి.మాచవరంలో మంగళవారం జరిగిన ఆ సంఘం మండల 9వ మహాసభకు అన్నవరపు శేషారావు, మద్దిరాల సుశీల అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ రంగం పాలకుల విధానాల వల్ల సంక్షోభంలోకి కూరుకుపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం కొత్త చట్టాలు చేస్తున్నదని, అందులో భాగంగానే ఏ పంటకు గిట్టుబాటు రాని స్థితిని కల్పించి, వ్యవసాయం నుంచి రైతులను, రైతు కూలీలను దూరం చేసే చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో కష్టజీవులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు చేస్తున్నదని అన్నారు. కూలి పనులు చేసే క్రమంలో ప్రమాదాల్లో కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని, వారి కుటుంబాలు తీవ్రంగా గుల్ల అవుతున్నాయని, కష్టజీవులు రక్షణ కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సభలో అబ్బూరి వెంకటేశ్వర్లు, బంకా, సుబ్బారావు, మాలతి, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

దర్శి, మేజర్‌న్యూస్: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి పంటల ఉత్పాదకతను పెంచుకొని అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ అధికారిని కె.రాధ కోరారు. మండలంలోని కొర్లమడుగు, కొత్తపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాధ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునికతను ప్రోత్సహించడం రైతులకు అవసరమైన సమాచారం అందించుట కోసం ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి రైతు తాము సాగు చేసే పంటకు రాపి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ కౌలు రైతుల కార్డులు, పీఎం కిసాన్ పంటల బీమా గురించి రైతులకు వివరించారు. పంటల బీమాకు జులై 31వ అఖరు అని వరికి ఆగస్టు 15 లోపు బీమా చేయించుకోవాలని ఏవో రాధ కోరారు. ఎరువులు విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులను కోరారు. వరి నారుమడి యాజమాన్య పద్ధతుల గురించి రైతులు వివరించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు త్యాగరాజు, సత్తార్ రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతిలో వ్యవసాయంతో అధిక లాభాలు



పంగులూరు, మేజర్‌న్యూస్: రైతులు పంట సాగులో ఆధునిక పద్ధతి ఆలంబించడం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబా రెడ్డి అన్నారు. మండలంలోని ఆరికట్లవారిపాలెం, ముప్పవరం గ్రామాలలో పొలం పిలుస్తున్నది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులందరూ పంట హక్కు పత్రాలను తప్పనిసరిగా పొందటం ద్వారా పంట నష్టపరిహారం, విత్తనాల సబ్సిడీలు, పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి దోహద పడుతుందన్నారు. పొగాకు పంటకు ప్రత్యన్మాయంగా జొన్న,మొక్కజొన్న, పప్పుధాన్యాల పంటలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో విఏఏ గోపీకృష్ణ రైతులు పాల్గొన్నారు.